www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 235 బుధవారం, మే 20, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు

## భూసేకరణ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం
- పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ



**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆ జిల్లా సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు రేవంత్‌రెడ్డి కీలక సూచనలు చేశారు.వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తాం : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయించాలని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు. నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.మా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు : పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తానని ఆనాడు కేసీఆర్ చెప్పి రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుపై రూ.25 కోట్లే ఖర్చు పెట్టారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ కాంగ్రెస్ హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం పూర్తి చేసినట్లు పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డికి కావాల్సిన 90 టీఎంసీలు బీఆర్ఎస్ తేలేకపోయిందని, తాము తెచ్చి తీరుతామని అన్నారు. పాలమూరుపై బీఆర్ఎస్‌ది సవతి తల్లి ప్రేమ అని అన్నారు. సమీక్ష అనంతరం ఈ మేరకు మాట్లాడారు.సమావేశంలో మంత్రులు : కృష్ణా జలాలపై హక్కులను తాకట్టు పెట్టిందే కేసీ ఆర్ అని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారన్న ఆయన, గత ప్రభుత్వం కన్నా ఎక్కువే వరి కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా బీఆర్ఎస్ మార్చిందని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, వీర్లపల్లి శంకర్, బం డ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు హాజరయ్యారు.

### పాలమూరు ప్రాజెక్టులపై మాట్లాడే

# అర్హత బీఆర్ఎస్‌కు లేదు



**హైదరాబాద్, మే 19:** బీఆర్ఎస్ నేతలకు పాలమూరు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 2015లో అప్పటి సీఎం కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని... రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారని గుర్తు చేశారు. లక్ష కోట్ల ప్రాజెక్టును పదేళ్లలో రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం ఎలా పూర్తి అయినట్లు అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు తర్వాత మొదలుపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లు ఖర్చు చేసి ఎలా పూర్తి చేశారని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.గట్టు, కల్వకుర్తి, జూరాల, కోయిల్ సాగర్, భీమా అన్ని ప్రాజెక్టుల విషయంలో పక్షపాతం చూపారని మంత్రి మండి పడ్డారు. కల్వకుర్తి పంపులు కూడా బాగు చేయలేకపోయారన్నారు. పాలమూరు ప్రాజెక్టు నీటి కేటాయింపులు సాధించలేకపోయారని తెలిపారు. కృష్ణా నీటిని పదేళ్లు ఏపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. గద్వాల్‌లోని ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పదేళ్లలో రిస్టోర్ చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో స్వయంగా ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి చర్చిం చామని చెప్పారు. సీఎం కూడా పాలమూరు వాసి కాబట్టి.. ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కల్వకుర్తి కింద చేపట్టనున్న గొల్లపల్లి రిజర్వాయర్‌ను చేపట్టవద్దని బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

# స్వచ్ఛ భారత్


## మిషన్-అర్బన్ 2.0 సమీక్షా సమావేశం



**ఢిల్లీ:** దేశ రాజధానిలో 'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' జాతీయ సమీక్షా సమావేశం జరిగి ంది. కేంద్ర గృహని ర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగే ఈ సమావే శాలు ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సమీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ అంశాలపై చర్చించారు. అలాగే పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్రాలు, నగరాలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు, అనుభవాలు పరస్పరం పంచుకోవడంపైనా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 జాతీయ సమీక్షా సమా వేశంలో తెలంగాణ తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క పాల్గొన్నారు. తెలంగాణలో అమల వుతున్న శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పట్టణాభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా భట్టి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రకటించిన తెలంగాణ విజన్-2047 లక్ష్యాల గురించీ వివరించారు. దానికి అనుగుణంగా రాష్ట్రాన్ని భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా, సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం అభివృద్ధి విధా నాన్ని అనుసరిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఇందులో కోర్ అర్బన్ రీజియన్, పెరి-అర్బన్ రీజియన్, అగ్రికల్చరల్ రీజియన్ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.

### సెప్టెంబర్‌లో భారత్‌కు రష్యా

## అధ్యక్షుడు పుతిన్ రాక



**రష్యా:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌కు రానున్నారు. 2026-బ్రిక్స్ సదస్సు కోసం సెప్టెంబర్ 12-13 తేదీల్లో పుతిన్ దిల్లీలో పర్యటించనున్నారు. ఈ మేరకు రష్యా ప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ అధికారి కంగా ప్రకటించింది. అయితే, ఈ ఏడాది కాలంలో పుతిన్ భారత్‌కు రావడం ఇది రెండో సారి కావడం విశేషం. 2025 డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్?, రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాల బలోపేతంపై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు.

### ఈనెల 21న తెలంగాణ


# కేబినెట్ కీలక భేటీ



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పాలనాపరమైన మార్పులు, తాజా రాజకీయ పరిణామాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు వంటి పలు కీలక అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కేబినెట్ సమావేశం నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్ని ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులకు అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో చర్చించాల్సిన ఆయా శాఖల ఎజెండా అంశాలను, వాటికి సంబంధించిన పక్కా తెలుగు అనువాద ప్రతిపాదనలను మంగళవారం సాయంత్రం 6 గంటల లోపు తప్పనిసరిగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఏ శాఖకైనా కేబినెట్ చర్చ పరిధిలోకి వచ్చే అంశాలు లేకపోయినా.. ఆ వివరాలతో కూడిన 'నిల్' నివేదికను కూడా నిర్ణీత గడువులోగా సమర్పించాల్సి ఉంటుందని నిబంధన పెట్టారు.దీంతో పాటు పరిపాలన సజావుగా సాగడానికి వీలుగా సీఎస్ అధికారులకు మరో కీలక సూచన చేశారు. కేబినెట్ సమావేశం జరిగే సమయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులందరూ విధుల్లోనే ఉండాలని, ఏ ఒక్కరూ సెలవు పెట్టకుండా తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులు, నిధుల మంజూరు, ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలపై ఈ సమావేశంలో మంత్రిమండలి సుదీర్ఘంగా చర్చించనుండటంతో ఈ కేబినెట్ భేటీపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### మత్స్యకారుల ఖాతాల్లోకి

# రూ.262 కోట్లు.



**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని తుమ్మలపెంట వేదికగా నిర్వహించిన ప్రతిష్టాత్మక 'మత్స్యకారుల సేవ' కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.30 లక్షలకు పైగా మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఖాతాల్లోకి విడుదల చేశారు. వేట నిషేధ సమయంలో పూట గడవని మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఒక్కో కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక భరోసాసముద్రంలో చేపల వేట అనేది ఎంతో ప్రాణసంకటమైన, గుండె ధైర్యం కావాల్సిన పని అని సీఎం చంద్రబాబు కొనియాడారు. "ఎగిసిపడే అలలకు ఎదురెళ్లి, జీవనోపాధి కోసం రోజుల తరబడి కుటుంబాల ను వదిలి సముద్రంలోనే గడుపుతారు. తుపాను వస్తే కనీసం కుటుంబసభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి వారిది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇబ్బంది కలగకుండా చరిత్రలో తొలిసారిగా రూ.262 కోట్ల భారీ నిధులను విడుదల చేశామన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని 1,30,796 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరనుండగా, ప్రతి కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతుంది. కేవలం నెల్లూరు జిల్లాలోనే 11 వేల కుటుంబాలకు రూ.28 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. గత ఏడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు అందించినట్లు ఆయన గుర్తుచేశారు.

### కేసీఆర్ హయాంలో ఆ ప్రాజెక్టుకు భూసేకరణ లేకుండానే

# టెండర్లు పిలిచారు



**హైదరాబాద్, మే 19 :** పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు. (మంగళవారం) సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. ఐ=×ూ కింద జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు.వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సమీక్ష నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

### వారి త్యాగాల వల్లే మార్చి 31 కంటే ముందే

# నక్సలిజాన్ని నిర్మూలించాం



**న్యూ ఢిల్లీ :**భద్రతా బలగాల ధైర్యసాహసాలు, త్యాగాల వల్లే నిర్దేశిత గడువు 2026 మార్చి 31 కంటే ముందే దేశం నుంచి నక్సలిజాన్ని అంతం చేసి నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన 26వ సెంట్రల్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణమని అన్నారు. కేంద్రం చేపట్టిన నక్సల్స్ రహిత పోరాటానికి చాలా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమకు కనీస సహకారం అందిం చలేదని ఆరోపించారు. 2023 డిసెంబరు 13న ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పడిన వెంటనే బస్తర్‌లో మిగిలిన నక్సలైట్లను ఏరివే శామని అమిత్ షా తెలిపారు. బస్తర్ ప్రజలు ఇప్పుడు నిర్భయంగా జీవిస్తున్నారన్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధికి చేపట్టిన 'వీర్ గుండాధర్ సేవా డేరా' కార్యక్రమాన్ని కొనియాడారు."బస్తర్ ప్రజల్లో ఇప్పుడు భవిష్యత్తు పట్ల ఆత్మవిశ్వాసం, భరోసా వాతావరణం కనిపిస్తోంది. భయానక వాతావరణం, తుపాకుల నీడలో బతకాల్సిన పరిస్థితులు ఇప్పుడు ముగిసిపోయాయి. ఎట్టకేలకు బస్తర్ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోంది. బస్తర్ నక్సల్ రహిత ప్రాంతంగా మారడం మనందరికీ ఎంతో సంతోషకరమైన విషయం. 2024 ఆగస్టు 24న జరిగిన ఒక సమావేశంలోనే 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేస్తామని ప్రకటించాం. భద్రతా దళాల శౌర్యం, ధైర్యం, త్యాగాల ఫలితంగా మార్చి 31 గడువు తేదీకి ముందే నక్సలిజం పూర్తిగా నిర్మూలించాం. కాగా, 2023 డిసెంబర్ 13న విష్ణు దేవ్ సాయి నాయకత్వంలో ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. అంతకుముందు ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేది. నక్సల్ రహిత ఉద్యమంలో బీజేపీయేతర ప్రభుత్వాలు చాలా వరకు మాకు మద్దతు ఇచ్చాయి, కానీ ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాకు మద్దతు ఇవ్వలేదు."

బుధవారం, మే 20, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## పేదల పాలిట వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మే 19 :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదలకు వరంలా మారాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బాధితులకు మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మూడు లక్షల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఒక వరం లా మారాయి అన్నారు. బాధితులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవు ఆర్జిఐఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్



**రాజేంద్రనగర్, మే 19:** ట్రాఫిక్ నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆర్జిఐఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ హెచ్చరి ంచారు. మంగళవారం ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మే 19 న ట్రాఫిక్ నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. మొత్తం 15 కేసులు 32,000 విధించడం జరిగిందన్నారు . మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి రాజేంద్రనగర్ 10 స్పెషల్ కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగిందని వారి వివరాలు సుదర్శన అనే వ్యక్తి కి ఒకరోజు సాధారణ కారాగార శిక్ష,రెండువేల జరిమాన మిగతా పదిమందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 24 వేల జరిమానా విధించబడిందన్నారు. నాలుగు కేసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడంతో నమోదు చేయబడ్డాయని జరిమానా మొత్తం 6 వేలు రూపాయలు విధించబడిందన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. వాహనదారుడు జరిమానాలను నివారించడానికి వారి భద్రత నిర్ధారించడానికి, ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు.

## అబ్బాయిపాలెం లో సుందరయ్య 41వ వర్ధంతి

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

**మరిపెడ :** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరుడు, గొప్ప పార్లమెంటు నేత కామ్రేడ్ సుందరయ్య జీవితం ప్రజా చైతన్యానికి వేగుచుక్క అని సామాజిక ఉద్యమకారులు, ప్రముఖ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య అన్నారు. మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సిఐటియు- సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది, సమావేశానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య అంటే కేవలం ఉద్యమ నాయకుడు మాత్రమే కాదు గొప్ప ఆలోచనపరుడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం, వీర తెలంగాణ విప్లవ పోరాటానికి నాంది.పలికిన.నాయకుడున్నారు. తెలంగాణ రైతంగ సాయుధ





పోరాటం సుందరయ్య జీవితంలో అత్యంత చారిత్రాత్మక అధ్యయనం మన్నారు. నిజాం నిరంకుశ పాలనకు భూస్వాముల వ్యక్తి చాకిరి వ్యవస్థకు వ్యతిరేకంగా ఉండే వాడికి భూమి వినాదంతో కూలీ రైతులను సమీకరించి ఉద్యమాన్ని నడిపిన నాయకుడు అన్నారు.1946 నుంచి 1951 వరకు సాగించిన పోరాటంలో అజ్ఞాత జీవితాన్ని గడిపిన ఆయన ఆశయాలను మాత్రం విడిచిపెట్టలేదు. రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఆనాటి ప్రభుత్వం వేలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తల పొట్టన పెట్టుకుందని, వారి బలిదానం త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. ఆలాటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్రని నష్టంన్నారు. కానీ ఆయన ఆశయాలు మాత్రం దూరం చేయలేక పోయాయి, డబ్బు కులం మతం కార్పొరేట్ ప్రభావం రాజకీయాలను శాసిస్తున్న ఈ రోజుల్లో సుందరయ్య లాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని కోరారు. సమసమాజ స్థాపన నిర్మాణం కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న, కామిండ్ల వెంకన్న, జిన్నా మాధవి, సిఐటియు నాయకులు జినక కృష్ణమూర్తి, సైదులు, చుక్క మల్లయ్య, జిన్నా ధనమ్మ, ఉపేంద్ర, గంగా, సావిత్ర, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల అక్రమ రవాణా గుట్టురట్టు:బొలెరో వాహనంతో పాటు ఆరు పశువుల స్వాధీనం

**-తడికలపూడి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై రాజేందర్'మెరుపు'తనిఖీలు**

**-హింసకు గురైన పశువులు పాల్వంచ గోశాలకు తరలింపు...ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు**

**టేకులపల్లి,మే19 :** మండల పరిధిలో చట్టవిరుద్ధంగా, ఎలాంటి రవాణా అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న ఒక బొలెరో వాహనాన్ని పట్టుకొని,ఇద్దరు వ్యక్తులపై పశు క్రూరత్వ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.సుజాతనగర్ మండలం,ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన భుక్య ఈర్య(తండ్రి:రంగ్య,వయసు 51 సంవత్సరాలు)అనే వ్యక్తి ఆళ్లపల్లి మండలంలోని సరిహద్దు గ్రామాలలో పేయలు-3,గిత్తలు-3(మొత్తం 6 పశువులు)తక్కువ ధరకు కొనుగోలు చేశాడు.వాటిని కబేలాలకు తరలించే వారికి అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో పండితాపురం



సంతకు తరలించేందుకు ప్రణాళిక వేశాడు.ఈ క్రమంలో హాలియా తండ గ్రామానికి చెందిన కొర్ర రామా అనే వ్యక్తికి చెందిన బొలెరో వాహనం(నెంబర్ టీజీ 28 టి 4189)లో ఆ ఆరు పశువులను ఎలాంటి కనీస వసతులు లేకుండా,క్రూరమైన పద్ధతిలో ఇరుకైన వాహనంలో కుక్కి పండితాపురం సంతకు తరలిస్తున్నారు.ఈరోజు ఉదయం 07:30 గంటల సమయంలో టేకులపల్లి ఎస్సై రాజేందర్ తన సిబ్బందితో కలిసి తడికలపూడి(క్రాస్)రోడ్డు వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఆ సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన సదరు బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా,పశువుల అక్రమ రవాణా ఉదంతం వెలుగుచూసింది.దీంతో పోలీసులు తక్షణమే స్పందించి వాహనంలో ఉన్న ఆరు పశువులను సురక్షితంగా రక్షించి,పాల్వంచలోని గోశాలకు తరలించారు.పశువులను అక్రమంగా,క్రూరంగా రవాణా చేస్తున్న భుక్య ఈర్య,వాహన యజమాని కొర్ర రామా ఇద్దరిపై'మృగాలపై క్రూరత్వ నిరోధక చట్టం -1960'లోని నిబంధనలతో పాటు,రవాణా నియమాలను ఉల్లంఘించినందుకు గాను టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.వ్యవసాయానికి ఉపయోగపడే పశువులను నిబంధనలకు విరుద్ధంగా,కబేలాలకు తరలించే ఉద్దేశంతో అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.పశువులను వాహనాలలో తరలించేటప్పుడు రవాణా నియమాలను ఖచ్చితంగా పాటించాలి.మండలంలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ రవాణా సాగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

## డిగ్రీలు చేతిలో ఉన్నా శ్రమనే నమ్మాడు...ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డుపై ఎంబీఏ యువకుడి'గప్‌చుప్'జీవన పోరాటం!



**టేకులపల్లి,మే 19 :** ప్రస్తుత సమాజంలో ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాల వేటలో అలసిపోతున్నారు.ప్రభుత్వ నోటిఫికేషన్ల కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తూ,వయస్సు పైబడిపోతూ మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్న వారు ఎందరో ఉన్నారు.ప్రైవేట్ రంగంలో కొలువులు దొరికినా,చదువుకు తగ్గ గుర్తింపు లేక ఎంతో మంది విద్యావంతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుత ున్నారు. కానీ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ఒక యువకుడు మాత్రం ఈ నిరాశను దరిచేరనివ్వలేదు.డిగ్రీలు చేతిలో ఉన్నా ఎవరి ముందో చేతులు చాచకూడదని నిశ్చయి ంచుకు న్నాడు.శ్రమను నమ్ముకుంటే సమాజంలో గౌరవంగా బతకొచ్చని నిరూపిస్తూ,ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు (జంక్షన్)కూడలిలో గప్‌చుప్(పానీపూరి)బండిని ఏర్పాటు చేసుకుని జీవన పోరాటాన్ని సాగిస్తున్నాడు.ఆ యువకుడే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసిన లకవత్ వినోద్ కుమార్.టేకులపల్లి మండలం పరిధిలోని ముత్యాలంపాడు గ్రామానికి చెందిన గిరిజన యువకుడు లకవత్ వినోద్ కుమార్ ఎంతో కష్టపడి ప్రతిష్టాత్మకమైన ఎంబీఏ కోర్సును విజయవంతంగా పూర్తి చేశాడు.చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం నగరాల బాట పట్టినా,అక్కడ వచ్చే అరకొర జీతాలు నివాస ఖర్చులకు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో వినోద్ కుమార్ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు.ఏ వ్యాపారమూ చిన్నది కాదు,కష్టపడి చేసే పనిలో సిగ్గుపడాల్సింది ఏమీ లేదు అనే దృఢ సంకల్పంతో తన సొంత ప్రాంతమైన ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు జంక్షన్‌ను తన వ్యాపార వేదికగా మార్చుకున్నాడు.ఒక విద్యావంతుడిగా ఆయన తన వ్యాపారంలో ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తున్నాడు.వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో,నాణ్యమైన పదార్థాలతో గప్‌చుప్ తయారు చేస్తున్నాడు.చదువుకున్న మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను వ్యాపారంలో ఉపయోగిస్తూ చాలా తక్కువ సమయంలోనే ఈ"ఎంబీఏ గప్‌చుప్ వాలా"స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాడు.కష్టపడి పని చేస్తున్నప్పటి కీ,వి నోద్ కుమార్ ప్రస్తుత సంపాదన కేవలం రోజువారీ కుటుంబ అవసరాలకే సరిపోతోంది.ఈ వ్యాపారాన్ని ఒక ఆధునిక మొబైల్ ఫుడ్ స్టాల్‌గా మార్చాలని,వ్యాపారాన్ని మరింత విస్తరించి స్థానికంగా ఉన్న మరికొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనేది ఆయన ఆకాంక్ష.అయితే ఈ విస్తరణకు కనీసం కొన్ని వేల రూపాయల పెట్టుబడి అవసరం అవుతోంది .ఎటువంటి పూచీకత్తు లేని ఒక సాధారణ గిరిజన యువకుడికి బ్యాంకుల నుండి రుణాలు లభించడం కష్టంగా మారింది.స్వయం ఉపాధిని నమ్ముకున్న వినోద్ కుమార్ లాంటి చదువుకున్న యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పీఎం స్వనిధి,ముద్ర లోన్ పథకం,లేదా ఎస్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ద్వారా వినోద్ కుమార్‌కు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు మరియు మేధావులు కోరుతున్నారు."ఉద్యోగాలు రాలేదు...కాబట్టి మేం ఏ పనీ చేయలేం" అంటూ నిరాశతో తప్పుడు మార్గాల వైపు వెళ్తున్న నేటి యువతకు లకవత్ వినోద్ కుమార్ ఒక గొప్ప రోల్ మోడల్.శ్రమ జీవనాన్ని నమ్ముకున్న ఇలాంటి విద్యావంతుడిని టేకులపల్లి మండల ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు స్పందించి,వినోద్ కుమార్‌కు ప్రభుత్వ పథకాల ద్వారా తక్కువ వడ్డీకే సబ్సిడీ రుణాన్ని అందించి ఆదుకోవాలి.

## కేక్‌ల మీద వాడే క్రీమ్ డెయిరీనా, నాన్-డెయిరీనా అని తెలుసుకోవడం ఎలా.. ఇలా చేస్తే చాలు..



పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టంగా తినే వాటిల్లో కేక్ ఒకటి. ప్రతి శుభకార్యంలో ఇప్పుడు కేక్ కట్టింగ్ తప్పనిసరైందని చెప్పవచ్చు. అయితే కేక్‌పై ఉండే క్రీమ్ నిజమైన డెయిరీ క్రీమా, లేక నాన్-డెయిరీ క్రీమా అనే సందేహం చాలా మందికి వస్తుంటుంది. బయటకు చూస్తే రెండూ ఒకేలా కనిపించినా, రుచి, టెక్స్చర్, తయారీ విధానం పరంగా ఇవి పూర్తిగా భిన్నమని ఫుడ్ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ బేకరీల్లో ఎక్కువగా ఉపయోగించే నాన్-డెయిరీ క్రీమ్ గురించి తెలుసుకోవడం వినియోగదారులకు ఉపయోగకరమని సూచిస్తున్నారు. సాధారణంగా విప్డ్ డెయిరీ క్రీమ్ ఆవు పాలతో తయారవుతుంది. ఇందులో కనీసం 30 శాతం వరకు పాల కొవ్వు ఉంటుంది. ఈ ఫ్యాట్ కారణంగానే క్రీమ్‌కు మృదువైన టెక్స్చర్, క్రీమీ ఫీలింగ్ వస్తాయి. విప్ చేసినప్పుడు గాలిని పట్టుకుని లైట్‌గా, ఫ్లఫీగా మారుతుంది. బ్రాండెడ్ బేకరీల్లో కనిపించే సాఫ్ట్ క్రీమ్ కేక్‌లలో సాధారణంగా ఇలాంటి డెయిరీ క్రీమ్ ఉపయోగిస్తారు.

తేడా ఏమిటి..మరోవైపు నాన్-డెయిరీ క్రీమ్ పూర్తిగా వేరే ఉత్పత్తి. ఇది సాధారణంగా నీరు, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఆయిల్, కార్న్ సిరప్, స్టెబిలైజర్స్, ఎమల్సిఫైయర్స్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇది డెయిరీ క్రీమ్‌లా కనిపించేందుకు ప్రత్యేకంగా తయారు చేస్తారు. అయితే ఇది సహజ పాల ఉత్పత్తి కాదని నిపుణులు వివరిస్తున్నారు. దేశంలో ఎక్కువ బేకరీలు నాన్-డెయిరీ క్రీమ్‌ను ఉపయోగించడానికి ప్రధాన కారణం వాతావరణమే. అధిక ఉష్ణోగ్రతల్లో డెయిరీ క్రీమ్ త్వరగా కరుగుతుంది. కానీ నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువసేపు ఆకారాన్ని నిలుపుకుంటుంది. కేక్ డెకరేషన్స్, డిజైన్స్ కూడా స్పష్టంగా కనిపిస్తాయి. డెలివరీ సమయంలో కూడా ఇది సులభంగా చెడిపోదు. కేక్‌పై ఉన్న క్రీమ్ ఏ రకమో కొన్ని లక్షణాల ద్వారా గుర్తించవచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ సాధారణంగా తేలికగా, మైల్డ్ స్వీట్‌గా ఉంటుంది. నోట్లో వేసుకున్న వెంటనే కరిగిపోతూ పాల రుచిని ఇస్తుంది. తిన్న తర్వాత ఆయిలీ ఫీలింగ్ ఉండదు. అదే నాన్-డెయిరీ క్రీమ్ అయితే ఎక్కువ తీపిగా ఉండటంతోపాటు కొంచెం ఆర్టిఫిషియల్ రుచి వస్తుంది. కొందరికి ఇది మైనం లాంటి లేదా ఆయిలీ ఫీలింగ్ ఇస్తుంది. తిన్న తర్వాత నాలుకపై కొద్దిసేపు కొవ్వు పొర ఉన్నట్టుగా అనిపిస్తుంది.రూపాన్ని చూసి చెప్పవచ్చు..క్రీమ్ రూపాన్ని చూసి కూడా కొంతవరకు అంచనా వేయొచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ కొంచెం మ్యాట్ ఫినిష్‌లో కనిపిస్తుంది. పైపింగ్ డిజైన్లు సాఫ్ట్‌గా ఉంటాయి. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం ఎక్కువ గ్లోసీగా, ప్లాస్టిక్ లుక్‌తో కనిపిస్తుంది. కేక్‌పై డిజైన్లు కూడా చాలా షార్ప్‌గా, గట్టిగా కనిపిస్తాయి. చేతికి తగిలినప్పుడు కూడా తేడా తెలుస్తుంది. డెయిరీ క్రీమ్ శరీర వేడితో త్వరగా కరుగుతుంది. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం కొంత గట్టిగా, మైనంలా ఉండి త్వరగా కరగదు. ప్యాకేజ్డ్ కేక్‌లలో అయితే ఇన్‌గ్రిడియెంట్స్ లిస్ట్ చూసి తెలుసుకోవచ్చు. క్రీమ్, డెయిరీ క్రీమ్ వంటి పదాలు ఉంటే అది పాల ఆధారిత క్రీమ్ అయ్యే అవకాశం ఉంది. వెజిటబుల్ ఫ్యాట్, నాన్-డెయిరీ టాపింగ్, పామ్ ఆయిల్, స్టెబిలైజర్స్ వంటి పదాలు ఉంటే అది నాన్-డెయిరీ క్రీమ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఏదీ పూర్తిగా చెడు కాదు అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డెయిరీ క్రీమ్ సహజమైన రుచి ఇస్తే, నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువ స్థిరత్వం కలిగి ఉంటుంది. ముఖ్యంగా లాక్టోజ్ అసహనం ఉన్నవారికి లేదా వెగన్ ఆహారం తీసుకునేవారికి నాన్-డెయిరీ క్రీమ్ ఉపయోగకరంగా ఉంటుంది. కేక్ కొనేటప్పుడు ఫ్రెష్ క్రీమ్ అంటే నిజంగా ఏ క్రీమ్ వాడుతున్నారో బేకరీని నేరుగా అడగడం మంచిది. రుచి, టెక్స్చర్, గుర్తించవచ్చు.

## పప్పు దినుసులను తిన్న తరువాత జీర్ణ సమస్యలు వస్తున్నాయా.. అయితే వాటిని ఇలా తీసుకోండి..

పప్పులు భారతీయ ఆహారంలో కీలక భాగంగా ఉంటాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, అవసరమైన పోషకాలతో నిండి ఉండడంతో రోజువారీ భోజనంలో ఎక్కువగా వాడుతుంటారు. అయితే పప్పులు తిన్న తర్వాత కొందరికి పొట్ట ఉబ్బరం, బరువుగా అనిపించడం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. అయితే దీనికి పప్పులు కారణం కాకపోవచ్చని, వాటిని సరైన విధంగా సిద్ధం చేయకపోవడమే ప్రధాన కారణమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పప్పులు వండే ముందు నానబెట్టడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అన్ని రకాల పప్పులకు ఒకే విధమైన నానబెట్టే సమయం సరిపోదని చెబుతున్నారు. ఏ పప్పును ఎంతసేపు నానబెట్టాలో తెలుసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని వివరిస్తున్నారు.రాత్రంతా నానబెట్టడం మంచిది..

చిన్న పరిమాణంలో ఉండే పూర్తి గింజల పప్పులు ఇతర పెద్ద లెగ్యూమ్స్‌తో పోలిస్తే తేలికగా జీర్ణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని సుమారు 7 నుంచి 8 గంటలు, ముఖ్యంగా రాత్రంతా కొద్దిగా ఉప్పు వేసి నానబెట్టడం మంచిదని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పప్పులు మెత్తబడటంతో పాటు వండటానికి సులభమవుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని చెబుతున్నారు. అలాగే రాజ్మా, శనగలు, చోలే వంటి పెద్ద లెగ్యూమ్స్‌కు మరింత సమయం అవసరమని చెబుతున్నారు. వీటి పై పొర గట్టిగా ఉండటంతో జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలకు కారణమవుతాయని వివరిస్తున్నారు. కనీసం 10 నుంచి 12 గంటల పాటు రాత్రంతా



నానబెట్టాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణానికి ఇబ్బంది కలిగించే కొన్ని సంయోగాలు తగ్గిపోతాయని అంటున్నారు.పొట్టు తీస్తే ఎక్కువ సేపు అవసరం లేదు..అలాగే పొట్టు తీసిన రకాలైన కందిపప్పు, మినప పప్పు వంటి వాటికి ఎక్కువసేపు నానబెట్టాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. వీటిలో బయటి పొర లేకపోవడంతో ఇవి తేలికగా జీర్ణమవుతాయని పేర్కొంటున్నారు. సుమారు 4 నుంచి 5 గంటలు నానబెట్టడం సరిపోతుందని సూచిస్తున్నారు. పప్పులు నానబెట్టడం ఒక ఎంపిక కాదు, తప్పనిసరి అలవాటు కావాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు గట్ ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలియజేస్తున్నారు. ఈ చిన్న అలవాటు వల్ల పొట్ట ఉబ్బరం తగ్గడం, పోషకాలు శరీరానికి మెరుగ్గా అందడం, భోజనం తిన్న తర్వాత తేలికగా అనిపించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు. పప్పులు తిన్నప్పుడు జీర్ణ సమస్యలు వస్తున్నాయని భావించే వారు

## దేశ నిర్మాణంలో కలెక్టర్ల కీలక పాత్ర అత్యుత్తమ కలెక్టర్ల జాబితాలో తెలంగాణకు గౌరవం

**-- మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి బూదాల బాబూరావు అభినందనలు**





**బాలానగర్ మే 20 ( పీపుల్స్ న్యూస్)**దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన వంద మంది జిల్లా కలెక్టర్లలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముగ్గురు కలెక్టర్లు చోటు దక్కించుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని సామాజిక కార్యకర్త బూదాల బాబూరావు పేర్కొన్నారు. ముఖ్యంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అత్యుత్తమ కలెక్టర్ల జాబితాలో ఎంపిక కావడం జిల్లా ప్రజలకు ఆనందాన్ని కలిగించిందన్నారు. దేశంలోని సుమారు 800 జిల్లాల కలెక్టర్ల పనితీరును పలు కీలక అంశాల ఆధారంగా సమీక్షించి, ప్రజా సేవలు, పరిపాలనా సామర్థ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల అభిప్రాయాలు, ప్రజాప్రతినిధుల సూచనలు వంటి అంశాలను పరిశీలించి ఈ ఎంపిక నిర్వహించినట్లు ఫేం ఇండియా మ్యాగజైన్ ద్వారా తెలిసిందని తెలిపారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అభివృద్ధికి కలెక్టర్ మను చౌదరి చేస్తున్న సేవలు విశేషమని భూదాల బాబురావు కొనియాడారు. ముఖ్యంగా జిల్లా పరిధిలోని కండ్లకోయ ప్రాంతంలోని సర్వే నంబర్లు 135, 136లో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి, ప్రజా అవసరాల దృష్ట్యా కోర్టు కాంప్లెక్స్ కోసం 5 ఎకరాలు, జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 4 ఎకరాలు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం మరో 4 ఎకరాలు కేటాయించే దిశగా చర్యలు చేపట్టడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల పట్ల కలెక్టర్ చూపిస్తున్న సమానత్వ భావన, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి కారణంగానే ప్రజల్లో ఆయనకు మంచి గుర్తింపు లభించిందన్నారు. జిల్లా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దళిత సంఘాలు కలెక్టర్ మను చౌదరికి ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భూదాల బాబురావు స్పష్టం చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటోలో మర్చిపోయిన రూ.1.20 లక్షల నగదు బ్యాగును గంటల్లోనే రికవరీ

**బాధితుడికి అప్పగించిన రాంగోపాల్‌పేట పోలీసులు**



**హైదరాబాదు కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, మే 19 (పీపుల్స్ న్యూస్) :** ఒక పౌరుడి అత్యవసర పరిస్థితి పై రాంగోపాల్‌పేట పోలీసులు అత్యంత వేగంగా స్పందించారు. ఆటోలో పొరపాటున వదిలేసిన రూ. 1,20,000 ల నగదు గల బ్యాగును అతి తక్కువ సమయం లోనే సురక్షితంగా రికవరీ చేసి, బాధితుడికి అందజేశారు. ఈ నెల 18న సాయి కుమార్ అనే వ్యక్తి రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు సమర్పించారు. తన తండ్రి ఆపరేషన్ నిమిత్తం మధ్యాహ్నం సుమారు 2:00 గంటల ప్రాంతంలో తాము ఒక ఆటోలో కిమ్స్ ఆసుపత్రికి వచ్చామని, అయితే ఆసుపత్రికి చేరుకున్న కంగారులో చికిత్స కోసం ఉంచిన రూ. 1,20,000ల నగదు ఉన్న తన బ్యాగును ఆటోలోనే మర్చిపోయినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే రాంగోపాల్‌పేట ఎస్‌హెచ్‌ఓ బి. సురేష్ కుమార్ తక్షణమే స్పందించి, క్రైమ్ స్టాఫ్ హెడ్ కానిస్టేబుల్ జి. సురేష్ , కానిస్టేబుల్ ఎస్. ప్రమోద్ కుమార్ , కానిస్టేబుల్ బి. నరసింహ లతో కూడిన ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. ఈ బృందం ఆసుపత్రి పరిసరాల్లోని , మార్గంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆటో నంబరును గుర్తించి, సదరు ఆటో డ్రైవర్‌ను విజయవంతంగా ట్రేస్ చేశారు. పోలీసు బృందం ఆటోను గుర్తించిన వెంటనే, ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, ఫిర్యాదుదారునికి సంబంధించిన బ్యాగును, అందులోని రూ. 1,20,000/- నగదును పైసా కూడా తగ్గకుండా పోలీస్ అధికారుల సమక్షంలో భద్రంగా అప్పగించారు. కష్టసమయంలో మెరుపు వేగంతో స్పందించి, తన తండ్రి వైద్యానికి అవసరమైన నగదును తిరిగి ఇప్పించిన రాంగోపాల్‌పేట పోలీసులకు ఫిర్యాదుదారుడు సాయి కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఆటో డ్రైవర్ ప్రదర్శించిన నిరుపమానమైన నిజాయితీని అభినందిస్తూ రాంగోపాల్‌పేట ఎస్‌హెచ్‌ఓ బి. సురేష్ కుమార్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే కేసును వేగంగా ఛేదించిన క్రైమ్ బృందాన్ని ఎస్‌హెచ్‌ఓ ప్రత్యేకంగా అభినందించారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 19 (పీపుల్స్ న్యూస్) :** బాలల భద్రత , నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడంలో పోలీసు శాఖ , న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతను చాటుతూ నేడు ఒక కీలక తీర్పు వెలువడింది. 11 ఏళ్ల బాలుడిపై లైంగిక దాడికి ఒడిగట్టిన ఆటో డ్రైవర్‌కు హైదరాబాద్‌లోని ఫోక్సో చట్టం ప్రత్యేక సెషన్స్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం... 2019, అక్టోబర్ 29న రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘోరం జరిగింది. బాధితుడైన 11 ఏళ్ల బాలుడు రాణిగంజ్ వెళ్లేందుకు జలవిహార్ సమీపంలో ఒక ఆటో ఎక్కాడు. అయితే, ఆటో డ్రైవర్ ఆటోను దారి మళ్లించి, బతుకమ్మ కుంట సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పొదల్లోకి బాలుడిని బలవంతంగా లాగి తీసుకొని వెళ్లాడు. అక్కడ బాలుడిపై ప్రకృతి విరుద్ధమైన లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలుడు ప్రతిఘటించడంతో, నిందితుడు బాలుడి తలను గోడకు గట్టిగా బాదాడు, దాంతో బాలుడి తలకు తీవ్ర రక్తస్రావమైంది. బాలుడి కేకలు విన్న స్థానికులు , బాటసారులు తక్షణమే స్పందించి, బాలుడిని రక్షించడమే కాకుండా నిందితుడైన ఆటో డ్రైవర్ అబ్దుల్ రెహమాన్ ను అక్కడికక్కడే పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. హైదరాబాద్ హాకా భవన్ లోని గౌరవనీయ ఫోక్సో చట్టం ప్రత్యేక సెషన్స్ జడ్జి కోర్టులో ఈ కేసు విచారణ సాగింది. మంగళవారం న్యాయమూర్తి జి. ఉదయ్ భాస్కర్ రావు నిందితుడిపై నేరం రుజువు కావడంతో నిందితుడు అబ్దుల్ రెహమాన్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ. 6,000/- ల జరిమానా విధించారు, బాధితుడైన బాలునికి రూ. 75,000/- ల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో నిందితునికి కఠిన శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించి, నిరంతరం పర్యవేక్షించిన పోలీస్ లీగల్ బృందాన్ని సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.

# పంట పొలాలలో వరి గడ్డి తగలబెట్టడం వల్ల భారీ నష్టాలు సంభవిస్తాయి

**రైతులు అవగాహన పెంచుకోవాలి**
**ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తప్పవు**
**ఎస్ ఐ తాజుద్దీన్.**









**గోవిందరావుపేట పస్రా ములుగు జిల్లా ప్రతినిధి మే 19(పీపుల్స్ న్యూస్ )**పంట పొలాల్లో వరి కోత పూర్తయిన అనంతరం మిగిలిపోయిన వరి గడ్డిని తగలబెట్టడం తో అనేక నష్టాలు సంభవిస్తాయినీ పస్రా ఎస్సై తాజుద్దీన్ ఉన్నారు. మండలశీలో మంగళవారం పలువురి రైతుల పంట పొలాలను సందర్శించారు. రైతుల తో మాట్లాడుతూ పంట పొలంలో వరి గడ్డి తగల పెట్టడం తో జరిగే ప్రమాదాలు రైతుల కు వివరించి.అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కనిపిస్తున్నది. అన్నారు అయితే ఈ చర్య వల్ల పర్యావరణానికి, భూమి సారానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అని తెలిపారు.వరి గడ్డిని కాల్చివేయడం వల్ల భూమిలో ఉండే సహజ సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గిపోతుంది. దీంతో తదుపరి పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా పొలాల్లో ఉండే పురుగులకు మేలు చేసే జీవులు కూడా అగ్నికి ఆహుతి అవుతాయి.గడ్డి తగలబెట్టడం వల్ల భారీగా పొగ వ్యాపించి వాయు కాలుష్యం పెరుగుతుంది. ఈ పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి మండుట, అలర్జీ వంటి ఆరోగ్య సమస్యలు ప్రజల్లో పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాగే అగ్ని అదుపు తప్పి సమీపంలోని ఇతర పంట పొలాలు, చెట్లు, విద్యుత్ తీగలు దగ్ధమయ్యే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు రోడ్లపై పొగ కమ్ముకోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశమూ ఉంటుంది.వరి గడ్డిని కాల్చివేయకుండా పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో, బయో కంపోస్ట్ కోసం వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. అని ప్రతి రైతు అధికారుల సూచనలు సలహాలు తీసుకుని పాటించాలి అన్నారు.రైతులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తప్పవు ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందినీ హెచ్చరించారు.ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకే నిజమైన నివాళి

**-- ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి సీపీఎం నేత ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్ మే 20 ( పీపుల్స్ న్యూస్):**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ఆచరణలో అమలు చేస్తూ ప్రజల కోసం పోరాడడమే ఆయనకు నిజమైన నివాళి అని సీపీఎం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ అన్నారు. మంగళవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సీపీఎం బాలానగర్--కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీనగర్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ అలీ ఖాన్ సుందరయ్య నాయకత్వ లక్షణాలను గుర్తించి కమ్యూనిస్టు పార్టీలోకి తీసుకువచ్చారని, అనంతరం అమీర్ హైదర్ అలీ ఖాన్ జైలుకు వెళ్లిన తర్వాత దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో సుందరయ్య కీలకపాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. ప్రజల పక్షాన అంకితభావంతో పనిచేసిన సుందరయ్య గొప్ప పార్లమెంటేరియన్‌గా, శాసనసభ పక్ష నేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. పార్లమెంట్‌కు సైతం ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సైకిల్‌పై వెళ్లే నిరాడంబర జీవనశైలిని ఆయన అనుసరించారని తెలిపారు. నేటి పాలకులు ఆర్భాట రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తుండగా, సుందరయ్య మాత్రం జీవితాంతం ప్రజాసేవకే అంకితమయ్యారని అన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై రోజురోజుకు భారాలు మోపుతున్నాయని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను దెబ్బతీస్తోందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో ప్రజలందరినీ కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, అదే సుందరయ్యకు నిజమైన నివాళి అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, సీనియర్ నాయకులు పి. సత్తయ్య, భీమేశ్వరరావు, ఏ. విజయ, కే. కృష్ణ నాయక్, శ్రీను రాములు బోరెల్లి, సాయి రెడ్డి, జోగారావు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఎంకెఎన్ ఆర్ గార్డెన్‌లో ఈనెల 25న భారీ కార్యకర్తల సమావేశం

**-- కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలి: మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



పండాల సతీష్ గౌడ్ అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం

**బాలానగర్ మే 20 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 25న కూకట్‌పల్లిలోని ఎంకె ఎన్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొననున్న భారీ కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో సర్ 2026 అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా మంగళవారం ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా హాజరవుతున్న ఈ సమావేశం చాలా ప్రతిష్టాత్మకమైనదని, ఫతేనగర్ డివిజన్ నుండి కార్యకర్తలు,నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్యకర్తలే పార్టీకి బలమని, పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేది కార్యకర్తలేనని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈనెల 25న జరిగే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై కేటీఆర్ సందేశాన్ని ఆలకించాలని కోరారు. ఈ డివిజన్ స్థాయి సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ జన్మదిన వేడుకలు...

**బాలానగర్ మే 20 ( పీపుల్స్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్,టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ గారి సమక్షంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ మదన్ మోహన్ ఆయుర్ ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు గడపాలనీ, మరియు పార్టీలో మున్ముందు ఉన్నత పదవులు అలంకరించాలనీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మావీజ చైర్మన్, టిపిసిసి మహిళా కాంగ్రెస్ నేత శ్రీమతి కొండకింది పుష్పారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, మహేందర్,కిరణ్ కుమార్,అనిల్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు...



# వేర్వేరు కేసులో ఇద్దరికి శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 19 (పీపుల్స్ న్యూస్)** :వేర్వేరు నంబర్ల నుండి బాధితురాలికి పదే పదే ఫోన్ చేస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తున్న నింధితుడిపై 2 రోజుల సాధారణ జైలు శిక్ష రూ. 1,050/- జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు నిచ్చారు. వివరాల ప్రకారం.... బాలాపూర్ బిస్మిల్లా కాలనీకి చెందిన ఒమర్ బిన్ అహ్మద్ దాయిని (29) వేర్వేరు నంబర్ల నుండి బాధితురాలికి పదే పదే ఫోన్ చేస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్ర మానసిక ఆందోళనకు, ఇబ్బందులకు గురిచేసిన నిందితుడు పై రాంగోపాల్‌పేట పోలీసులు కొత్త భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 292 హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 70(ఛ) కింద పెట్టీ కేసు నమోదు చేశారు. నాంపల్లిలోని గౌరవనీయ XI స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు నిందితుడికి2 రోజుల సాధారణ జైలు శిక్ష రూ. 1,050/-జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.

మరో కేసులో ..బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న నింధితుడికి రూ. 3,350/- ల జరిమానా విధించింది.వివరాల ప్రకారం... ఖైరతాబాద్ కు చెందిన చీతరంబిల్ వైశాఖ్(38) ప్రైవేట్ ఉద్యోగి, అయితే నిందితుడు బాధితురాలితో పరిచయం పెంచుకున్నాడు. అయితే సదరు వ్యక్తికి ముందే వివాహమైందని తెలుసుకున్న బాధితురాలు అతనితో సంబంధాన్ని తెంచుకుంది. కక్ష గట్టిన నిందితుడు ఆమె ప్రైవేట్ ఫోటోలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు.దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బిఎన్ఎస్ సెక్షన్ 292 , హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 70(ఛ) కింద కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం అతనికి రూ. 3,350/- ల జరిమానా విధించారు.

## 40 సంవత్సరాల వయస్సు గల పెల్టోఫోరం చెట్టు విజయవంతంగా తరలింపు






**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 19 (పీపుల్స్ న్యూస్):** 40 సంవత్సరాల వయస్సు గల పెల్టోఫోరం చెట్టు విజయవంతంగా తరలించారు. జంక్షన్ అభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ చర్యలలో భాగంగా, బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్యాంలాల్ సమీపంలో ఉన్న సుమారు 40 సంవత్సరాల వయస్సు గల ఒక పెల్టోఫోరం చెట్టు వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్నట్లు గుర్తించారు.బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. జనకి రాములు, ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి , బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో, అటవీ శాఖ, జీహెచ్ఎంసీ యూబీడీ విభాగం , స్థానిక నాయకుడు హోసే-టోకుచర్ సహకారంతో, డీసీపీ ట్రాఫిక్-1 రాహుల్ రెడ్డి,అడిషనల్ డీసీపీ షాకీర్ హుస్సేన్,పర్యవేక్షణలో ప్రత్యేక చర్య చేపట్టారు. సంబంధిత అధికారుల అనుమతులు పొందిన అనంతరం, పెల్టోఫోరం చెట్టును జాగ్రత్తగా బేగంపేట్ సమాధి వాటిక ప్రాంగణానికి తరలించారు.సురక్షితంగా తరలింపునకు అనుకూలం గా చెట్టు కొమ్మలను శాస్త్రీయ పద్ధతిలో కత్తిరించారు. ఈ చెట్టు విజయవంతంగా తరలించ బడటంతో ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణికుల భద్రత మెరుగుపడటంతో పాటు నగర హరిత వాతావరణం కూడా పరిరక్షించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను కాపాడేందుకు శాఖ కట్టుబడి ఉందనే దానికి ఈ చర్య నిదర్శనం. తరలించబడిన చెట్టు ఆరోగ్యవంతంగా పెరిగి నిలదొక్కుకునేలా నిరంతర పర్యవేక్షణ , సంరక్షణ చర్యలు చేపట్టారు.

# గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 19 (పీపుల్స్ న్యూస్) :** అపస్మారక స్థితిలో ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సనత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మోతినగర్ లోని డాన్ బాస్కో స్కూల్ దగ్గర ఉన్న మటన్ షాప్ దగ్గర ఈ నెల 17న మధ్యాహ్నం ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న సనత్ నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స కోసం అంబులెన్స్ లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడిని గుర్తుపట్టిన వారు సనత్ నగర్ పోలీసులకు 8712680289 సమాచారం అందించాలన్నారు.

## ముంజం మీనా సతీష్ దంపతుల పెళ్లిరోజు వేడుకల సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ





**తిర్యాణి: మే 19:**తీర్యానీ మండలంలోని సుంగాపూర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మంగళవారం ముంజం సతీష్ మీనా దంపతుల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో కేంద్రం తీసుకొస్తున్న మార్పులను ఆయన వ్యతిరేకించారు. "పథకం పేరు మార్చడం సరికాదు" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాం చందర్ గ్రామ సర్పంచ్ సురేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధే విజయ్, కార్యదర్శి కుర్సెంగ శోభన్, నాయకులు అంకం గౌరయ్య, , మాజీ సర్పంచ్ గణపతి, కూన సురేష్, బుర్ర రమేష్ గౌడ్, చరణ్, వంశీ, పాల్గొన్నారు.

# 2002 సం"ఓటు హక్కు ఉన్నవారు ఇప్పటి ఓటర్ లిస్టులో సరి చూసుకోండి

- ఐటీడీఏ లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కి అవగాహన సదస్సు
- ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్




**భద్రాచలం, మే 19 :** భద్రాచలం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు 2002 సంవత్సరంలో ఓటు హక్కు ఉన్నవారు ఇప్పటి ఓటరు జాబితాలో సర్ మ్యాపింగ్ ద్వారా తమ పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నది లేనిది సరిచూసుకోవాలని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు.మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ లోని వివిధ శాఖల అధికారులు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి కొన్ని సూచనలు ఇస్తూ 2002 సంవత్సరంలో ఓటర్ జాబితాలో తమ పేర్లు ఉన్నది లేనిది సరిచూసుకొవాలని లేనియెడల సంబంధిత ఆధారాలు చూపించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. తమ పేర్లతో పాటు తమ కుటుంబ సభ్యుల పేర్లు మరియు మీ చుట్టుపక్కల ఉన్న ఓటర్లకు తెలియజేసి మ్యాపింగ్ ప్రక్రియ చేయించే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం భద్రాచలంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ ప్రారంభిస్తున్నారని, ఆ సమయంలో బిఎల్వోలు వారి పరిధిలోని వార్డులలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి ఎన్యూరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ఓటర్ జాబితాలో పేర్లు నమోదు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకొని వస్తే మీ సందేహాలను నివృత్తి చేసి తప్పనిసరిగా ఓటరు జాబితాలో రెవెన్యూ అధికారులు పేర్లు నమోదు అయ్యేవిధంగా సహకరిస్తారని ఆయన తెలుపుతూ ప్రతి ఒక్కరు సర్ మాపింగ్ ప్రక్రియలో ఓటు నమోదు చేసుకునే విధంగా రెవెన్యూ అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, గురుకులం ఆర్ సి ఓ అరుణకుమారి, ఎస్ డి సి ఆనంద్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ మరియు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లతోనే పర్యావరణ సమతుల్యం

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత,
- భద్రాచలం ఐ టి డి ఏ- పి ఓ, బి రాహుల్




**భద్రాచలం, మే 19:**:పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు అన్న సూత్రాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వారి దైనందన జీవితంలో భాగంగా పర్యావరణం ప చ్ఛదనం పరిశుభ్రంగా ఉండాలంటే తప్పనిసరిగా పర్యావరణాన్ని కాపాడుకొనుటకు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ ఆవరణలో జెన్ జాతీయ గరిమ ఉత్సవ్ 2026 మరియు జన్ భాగీ దారి సబ్సే దూర్ సబ్సేపహలె కార్యక్రమం సందర్భంగా యూనిట్ అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని 130 గిరిజన గ్రామాలలో జన్ జాతీయ గరిమ ఉత్సవ్ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు మరియు అంగన్వాడి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ బిల్డింగులలో ఈ కార్యక్రమానికి నియమించబడ్డ అధికారులు ఈ రోజు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపడతారని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మారుమూల గిరిజన ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ఈనెల 19 నుంచి జన జాతీయ గరిమ ఉత్సవాలను ప్రారంభించి 25వ తేదీ వరకు ఆయా గ్రామాలలో గిరిజనులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు తప్పనిసరిగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారని అన్నారు. దానిలో భాగంగా ఈ రోజు మనం పని చేసే కార్యాలయాలలో మనకు ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచి వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. చెట్లను పెంచడం వలన పరిసరాలు శుభ్రంగా ఉండి మనకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవని అందుకు ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మానవాళి అంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని, అందుకు తప్ప నిసరిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పి వి టి జి అధికారి గన్య, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఎల్ టి ఆర్ మనిధర్, ఇల్లందు ఏ టి డి ఓ భారతీదేవి మరియు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా జనగణన సర్వే నిర్వహించాలి

- ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ అంకిత్,




**అశ్వాపురం, మే 19:** : మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పలు కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు. మల్లెలమడుగు గ్రామంలో నిర వ్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రం, సీతారాంపురంలోని శివసాయి రైస్ మిల్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ కూడా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.మల్లెలమడుగు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లతో కలెక్టర్ మాట్లాడి, వివరాల నమోదు విధానం, డేటా సేకరణ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న 16వ జనగణన ఇదేనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి జనగణన కావడం విశేష మన్నారు. ఈసారి తొలిసారిగా పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

జనగణనలో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఒక్కో కుటుంబానికి సంబంధించిన వివరాలను సుమారు ఐదు నిమిషాల్లోనే నమోదు చేయవచ్చని కలెక్టర్ వివరించారు. ఎన్యూమరేటర్ల ఐడీ కార్డులపై ఉన్న క్యూ ఆర్ (ట=) కోడ్‌ను స్కాన్ చేస్తే వారి పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు అధికారిక సిబ్బందికి సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచార సేకరణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి ఇంటిని కవర్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లు, రైతులకు అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిన్నటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ప్రస్తుతం ఉన్న నిల్వలు, రైతుల నుంచి ధాన్యం రాక పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం కేంద్రంలో 5,550 ధాన్యం బ్యాగులు నిల్వలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.కొనుగోలు కేంద్రానికి మ్యాపింగ్ చేసిన రైస్ మిల్లుల వివరాలు, ధాన్యం తరలింపు ప్రక్రియ, లోడింగ్--అన్‌లోడింగ్ పరిస్థితులు, లారీల లభ్యత తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, రికార్డు నమోదు, నిల్వ, రవాణా వంటి ప్రక్రియలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా ధాన్యం పేరుకు పోకుండా మిల్లులకు సకాలంలో తరలించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ధాన్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ తేమ శాతం, శుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల మేరకు పారదర్శకంగా కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడారు. బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన హమాలీల పని పరిస్థితులు, వసతి, తాగునీరు, ఆహారం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, దిగుబడి పెంపు, సాంకేతిక సూచనలు గ్రామస్థాయిలో అందించేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ అన్నారు.అనంతరం అశ్వాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న శివసాయి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, స్టాక్ వివరాలు, మిల్లింగ్ ప్రక్రియపై మిల్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రైస్ మిల్లులో సుమారు 6,000 క్వింటాళ్ల ధాన్యం నిల్వలో ఉన్నట్లు మిల్ సిబ్బంది వివరించింది.మిల్లులో ధాన్యం నిల్వ విధానం, భద్రతా చర్యలు, రికార్డు నిర్వహణ, తరలింపు ప్రక్రియలను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మిల్లింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులు అమ్మిన ధాన్యం వేగంగా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు పేరుకుపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో సర్పంచ్ మర్రి సంధ్యారెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, తాసిల్దార్ సూర్యప్రకాష్, వ్యవసాయ శాఖ ఏడి తాతారావు, ఏఎస్ఓ రాజ్యలక్ష్మి, ఆర్ఐ లీలావతి,

# రైస్ మిల్లర్లు వరి ధాన్యంలో ఎలాంటి తరుగు తీయడానికి వీల్లేదు

: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 19 :**రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి తరుగు తీయకూడదు అని, సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలంలోని రాయినిపేట గ్రామంలో ఉన్న సాయి నందన ఇండస్ట్రీస్, అమడబాకుల గ్రామంలోని సాయి శ్రీనివాస రైస్ మిల్లులను సందర్శించి వరి అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రాయినిపేట గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం తేమ శాతం నిర్దేశించిన దానికన్నా తక్కువే ఇస్తున్నాం న్నారు. వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించ వద్దని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మిల్లులు, గో దాముల వద్ద వేచి ఉన్న లారీలను వీలైనంత త్వరగా ఖాళీ చేయ వాలని, వాహనాలను ఎక్కువసేపు నిరీక్షింప చేయవద్దని తెలిపారు.

**- ట్రక్ షీట్లను వెంటనే పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలి....**

ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తై రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు కూడా కలెక్టర్ సూచనలు చేస్తూ, రైతులు వరిని శుభ్రపరిచి తీసుకురావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతో మిల్లర్లు కోతలు విధించే ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. అదనంగా లారీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వరి ధాన్యం తరలింపు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# టీడీపీ అబద్ధాలు చెప్పదు... ప్రచారాలు చేసుకోదు



**నెల్లూరు, మే 19:** టీడీపీ స్థాపించిన నాటి నుంచి పార్టీకి, ఎన్టీఆర్, చంద్రబాబుకి ఎన్నెన్నో కష్టాలు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. మత్స్యకారులు కుటుంబ సభ్యుల్లా పార్టీతో ఉన్నారని తెలిపారు. టీడీపీ అబద్ధాలు చెప్పదని. ప్రచారాలు చేసుకోదన్నారు. ప్రజలకు ఏమి కావాలో అదే చేస్తుందని స్పష్టం చేశారు. 2014 - 2019 రాష్ట్రానికి, మత్స్యకారులకి స్వర్ణయుగమన్నారు. 2019 ఎన్నికల్లో ఓ దుర్మార్గుడి మాయ మాటలు నమ్మామని.. కులాల్లో చిచ్చుపెట్టారని అన్నారు. చిన్న ఏమర పాటుతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని విమర్శించారు. ప్రపంచంలో ఏపీని అసహ్యించుకునేలా చేశారని మండిపడ్డా రు.చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక.. పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ఎవరు చేశారో ఆలోచించాలన్నారు. వైసీపీ పేరు, ఆ నాయకుడి పేరు చెప్పనని... అవి చెబితే దరిద్రం చుట్టుకుంటుందంటూ వ్యాఖ్యానించా రు. ఆ ఐదేళ్లలో ఏ సబ్సిడీలు ఇచ్చారో చెప్పాలని ఛాలెంజ్ విసిరారు. బీమా సొమ్ము, ఆయిల్ సబ్సిడీ డబ్బులు బకాయిలు పెట్టారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల మర బోట్ల ఆగడాలని పూర్తిగా అరికట్టామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించాలి రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

**అమరావతి, మే 19 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు సచివాలయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేసి, ఉత్పత్తిని ప్రారంభించాలని ఆయన నిర్దేశిం చారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలు అయ్యేలా చూడటానికి, రాష్ట్ర ప్రభుత్వం సాధ్య మైన ప్రతి సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్ : ఈ సందర్భంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ జజూూ గోవిందరాజన్ నేతృత్వంలోని ఒక ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసింది. తిరుపతి జిల్లా, సత్యవేడు మండలం, రల్లకుప్పం ప్రాంతంలో రూ. 2,500 కోట్ల పెట్టుబడితో



ఏర్పాటు కానున్న బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను వారు ముఖ్యమంత్రికి వివరించారు.ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో : ప్రతినిధి బృందం అందించిన వివరాల ప్రకారం ఈ ప్లాంట్ ద్వారా ఏటా 9,00,000 మోటార్ సైకిళ్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నారు. అత్యాధునిక తయారీ యూనిట్‌తో పాటు ఈ ప్రాంగణంలో ప్రత్యేక టెస్టింగ్ ట్రాక్, పరిశోధన, అభివృద్ధి ) కేంద్రం, వెండర్ పార్క్ వంటి అనేక ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 15,000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.' అనే ఎలక్ట్రిక్ మోడల్ : ముఖ్యంగా సమీప భవిష్యత్తులో '6' అనే ఎలక్ట్రిక్ మోడల్‌ను విడుదల చేయాలని తమ కంపెనీ యోచిస్తోందని కూడా రాయల్ ఎన్‌ఫీల్డ్ బృందం ప్రస్తావించింది. ఈ సమావేశంలో భాగంగా ప్రభు త్వం ప్రకటించిన వివిధ ప్రోత్సాహకాలు, సదుపాయాల పట్ల వారు తమ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.ఎ న్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను అందుకున్న ముఖ్యమంత్రి : ఈ భేటీ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను బహుమతిగా స్వీకరించారు. ఆ నమూనా వాహనాన్ని పరిశీలించారు. అనంతరం, ఆయన హెల్మెట్ ధరించి, ఓ వాహనంపై కూర్చుని, మోటార్‌సైకిళ్ల పట్ల తనకున్న ప్రత్యేక ఆసక్తిని చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన పారిశ్రామిక అభివృద్ధికి , ఉపాధి అవకాశాలకు ఒక కేంద్ర బిందువుగా మారడంతో పాటు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ ప్రాజెక్టు సిద్ధంగా ఉంది. ఈ చొరవ ద్వారా, రాష్ట్రంలో పరిశ్రమలకు, పెట్టుబడులకు మరింత మెరుగైన ప్రోత్సాహాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

# స్వచ్ఛ రథాల తరహాలో రాష్ట్రమంతటా గ్రీన్‌షాపులు

**అమరావతి, మే 19 :** ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛ రథం' కార్యక్రమం సానుకూల ఫలితాలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పౌరులు తమ వద్ద ఉన్న పొడి వ్యర్థాలను ఈ స్వచ్ఛ రథాలకు అప్పగించి, వాటికి బదులుగా నిత్యావసర వస్తువులను పొం దే ఈ విధానాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు ఆదే శాలు జారీ చేశారు.గ్రీన్ షాప్ నమూనాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు : అదేవిధంగా తిరుపతి జిల్లాలో ఒక ప్రయోగాత్మక ప్రాజెక్టుగా ప్రారంభించిన 'గ్రీన్ షాప్' నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రాల వద్ద పొడి వ్యర్థాలను ఇచ్చి నిత్యావసర వస్తువులను పొందవచ్చనే విషయంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఏప్రిల్



నెలలో స్వచ్ఛ రథాల ద్వారా 18.86 లక్షల కిలోల వ్యర్థాలు సేకరించినట్లు ఆయన వివరించారు.ప్రత్యేక 'డాష్‌బోర్డ్'ను రూపొందించాలని ఆదేశాలు : ఈ సేకరించిన వ్యర్థాల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా జరిగేలా చూడటానికి ఆ వివరాలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక ప్రత్యేక 'డాష్‌బోర్డ్'ను రూపొందించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారి నిర్మాణం , అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ వేదిక ద్వారా అందించాలని ఆయన సూచించారు.నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు : పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఏ రహదారి పనులనైనా ప్రారంభించే ముందే, వాటి పూర్తికి ఒక నిర్దిష్ట గడువును కచ్చితంగా నిర్ణయించుకోవాలని, ఆ గడువులోపే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని ఆయన నొక్కి చెప్పారు. ఏ దశలోనూ నాణ్యత ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. రహదారుల వాస్తవ పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీ చేయడం ద్వారా మాత్రమే కచ్చితంగా అంచనా వేయగలమని పేర్కొంటూ, సీనియర్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.



**అమరావతి, మే 19 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్యం గురించి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఫోన్ చేసి ఆరా తీశారు. ఇటీవల పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొన్నిరోజుల క్రితం పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ముక్కుకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే.వైద్యుల సూచన మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. 'మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి. ఆరోగ్యం అన్నిటికన్నా ముఖ్యం. మీ ఆరోగ్యం బాగుంటేనే ప్రజల కోసం మరింత సమర్థంగా పని చేయగలుగుతారు' అంటూ పవన్ కల్యాణ్‌ను ఫోన్‌లో ప్రహ్లాద్ జోషి పరామర్శించారు. రాజకీయ బాధ్యతలతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. 'నేను ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు తప్పకుండా మిమ్మల్ని కలుస్తాను' అని డిప్యూటీ సీఎంకు చెప్పారు. అంతేకాకుండా పవన్ ఆరోగ్యం కోసం తాను తిరుపతి బాలాజీని ప్రార్థిస్తున్నానని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.

# స్విచ్‌లు నొక్కితే సీఎం కాలేరు

**విజయవాడ, మే19 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. (మంగళవారం) విజయవాడ వేదికగా షర్మిల మీడియాతో మాటా్లడారు. నేటికి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ప్రజలకు అపారమైన అభిమానం, ప్రేమ ఉన్నా యని వ్యాఖ్యానించారు. భూతద్దం పెట్టి వెతికినా వైఎస్ లాంటి వారు పుట్టరని చెప్పు కొచ్చారు. స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదు..వైఎస్ పేరు చెప్పుకుని జగన్ ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్ర చేశారని షర్మిల అన్నారు. ఆయన సీఎం అయ్యాక స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం స్విచ్‌లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు అవరనేది కొంత మంది తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ మధ్య నాయకులు సీఎం అవగానే ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్



రెండోసారి సీఎం అయ్యాక ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించారని.. ఈ క్రమంలో రచ్చబండకు వెళ్తుండగా చనిపోయారని ప్రస్తావించారు.వైఎస్ ఆశయాలను నాశనం చేశారు..తండ్రి ఆశయాలను సాధిస్తామని చెప్పి.. ఓట్లు వేయించుకున్న వారు.. ఆ తర్వాత ఆయన ఆశయాలనే నాశనం చేశారని షర్మిల దుయ్యబట్టారు. నిన్న సిగ్గులేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేశారని సెటైర్లు గుప్పించారు. వాళ్ల ప్రభుత్వంలో భారాలు మోపిన విషయాలు మరిచారా..? అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక కూడా ప్రధాని మోదీ చెప్పినట్లుగా తల ఆడించారని విమర్శించారు.

# మగవాళ్లు వేటకు వెళ్తే మహిళలు సీవీడ్ పండించాలి డబ్బులే డబ్బులు

**నెల్లూరు, మే 19:** తీరం మనదే. బోటూ మనదే. వేటా మనదేనం టూ సీఎం చంద్రబాబు మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదన్నా రు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడ మేంటి అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా తుమ్మలపెంట వేదికగా 'మత్స్యకారుల సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా 260 కోట్లు రూపాయలను మత్స్యకారుల ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. మన సరిహద్దుల వరకూ ఎన్ని చేపలుంటే అన్నీ పట్టుకోవచ్చని అలానే విదేశీ మార్కెట్లకు ఉత్పత్తి, ఎగుమతి చేయవచ్చునన్నారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80 శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతుందని సీఎం తెలిపారు.మత్స్యకారుల సాహసానికి సముద్రమే వేదికని సీఎం చంద్రబాబు అన్నారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచుతామని అలానే వీరి పిల్లలకు స్కిల్స్ నేర్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై సంతృప్తి ఎక్కువగా ఉన్న జిల్లా




నెల్లూరు జిల్లా అని కొనియాడారు. మట్నదటిసారి నెల్లూరు జిల్లాలో 2 పంటలకు నీళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే డబ్బులని, మగవాళ్లు వేటకు వెళ్తే మహిళలు సీవీడ్ పండించాలని సూచించారు. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా పాటించాలని అన్నారు. మత్స్యకారుల పిల్లల జీవితాలు మెరుగుపడాలని అలానే మీ జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని వెల్లడించారు.'' సముద్రంలో వేట నిలిచిపోతే పూట గడిచే పరిస్థితి లేదు. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. మత్స్యకారులు ఎన్నో రోజులు సముద్రంలోనే గడుపుతారు. తుపాను వస్తే కుటుంబసభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. సముద్రంలో చేపల వేట చాలా కష్టమైన పని. చేపల వేటకు ఎంతో ధైర్యం కావాలి. ఉవ్వెత్తున ఎగిసిపడే అలలకు సైతం ఎదురెళ్లే గుండె ధైర్యం కావాలి. జీవనోపాధి కోసం కుటుంబాలను వదిలి రోజులతరబడి వెళ్తారు.''- చంద్రబాబు, ముఖ్య మంత్రిఫేక్‌ప్రచారాలు నమ్మొద్దు: జువ్వలదిన్నెలో అత్యాధునిక షిప్పింగ్ హార్బర్ వచ్చిందని రూ.288 కోట్లలో దీని నిర్మాణం జరుగు తోందని సీఎం తెలిపారు. ఇప్పటికే 87 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ హార్బర్ మీ సొంతం ఫేక్ ప్రచారాలు నమ్మొద్దని చెప్పారు. సముద్ర సంపద ఉపయోగించు కోవాలని కోరారు. మన తీరంపై మనకే హక్కులు ఉంటాయని పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదని అన్నారు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుందని అప్పుడు వెంటనే అప్రమత్తమై ఎవరినీ రానివ్వమని చెప్పారు.200 మెకనైజ్డ్ బోట్లు శాంక్షన్‌కు సిద్ధంగా ఉన్నాయని 60 శాతం సబ్సిడీతో ఇస్తాం సీఎం వెల్లడిం చారు. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18 శాతం పెరిగిందని ఆ తర్వాత వైఎస్సా ర్సీపీ హయాంలో 2019-24 మధ్య 4 రెట్లు పడిపోయిందని సీఎం తెలిపారు. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించామని ఇవాళ 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల అందించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్ కులగణన రిపోర్ట్ రాష్ట్ర జనాభాలో సగంమంది బీసీలు ఎస్సీలు, ఓసీలు

**అమరావతి, మే 19** ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో 2024 క్రితం కులగణన చేసింది.. అయితే ఆ వివరాలు మాత్రం బయటకు రాలేదు. తాజాగా రెండేళ్ల క్రితం చేసిన కులగణనకు సంబంధించిన నివేదిక బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కూడా ముగింపు దశకు రాగా.. 2024 నాటి బీసీ జనాభా, ఇప్పుడు బీసీ జనాభా ఒకేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ జనాభా మొత్తం 5.31 కోట్లమంది ఉన్నారు.. అయితే పురుషుల కంటే మహిళలు 1.96 లక్షల మంది ఎక్కువ ఉన్నారు. మొత్తం జనాభా 5,31,39,056లో పురుషులు 2,63,60,353 మంది ఉంటే.. మహిళలు 2,65,56,816 మంది ఉన్నారు. ఈ సర్వేలో సామాజిక వర్గాల జనాభాకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ జనాభాలో బీసీలు ఏకంగా 50.59శాతం (2.69 కోట్లు)మంది ఉన్నారు.. రాష్ట్రంలో ఎస్సీ జనాభా 18.31% (ఎస్సీలు 97.32 లక్షల మంది) ఉన్నారు. ఓసీలు 23.53%, ఎస్టీలు 5.86%, ఏ కులమో చెప్పనివారు 8.75 లక్షల మంది ఉన్నారు.




హిజ్రాలు 4,842 మంది, జెండర్ వెల్లడించని వారు 2.17 లక్షలమంది ఉన్నారు.రాష్ట్రంలో బీసీలను 5 కేటగిరీలుగా, 138 కులాలున్నాయి. బీసీ-ఏ కింద 51, బీసీ-బీ కింద 27, బీసీ-సీ కింద ఒకటి, బీసీ-డీ కింద 45, బీసీ-ఇ కింద 14 ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లో జనాభాలో అత్యధికంగా 80.83శాతం (19.29 లక్షలు) బీసీలే ఉన్నారు. రెండో స్థానంలో విజయనగరం జిల్లాలో 76.55 శాతంతో (15.14 లక్షలు) ఉన్నారు. మూడో స్థానంలో అనకాపల్లి జిల్లా 72.73 శాతంతో (12.74 లక్షలు) ఉన్నారు. చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం 3.26 శాతం బీసీలు ఉన్నారు. బీసీల జనసంఖ్య పరంగా చూస్తే శ్రీకాకుళం అత్యధికంగా 19.29 లక్షల మంది ఉన్నారు.. రెండో స్థానంలో కర్నూలు జిల్లా (18.85 లక్షలు), మూడో స్థానంలో విశాఖపట్నం జిల్లా (15.48 లక్షలు)లు ఉన్నాయి.ఏపీలో ఎస్సీలు 18.31 శాతం (97.32 లక్షల మంది) ఉన్నారు. ఎస్టీలు 5.86శాతం (31.16 లక్షలు).. ఓసీలు 23.53 శాతం (1.25 కోట్లు )మంది ఉన్నారు. తమ కులం పేరు వెల్లడించని వారూ 1.64% (8.75 లక్షల) మంది ఉన్నాం^. ఎస్సీల్లో 59, ఎస్టీల్లో 34 ఉపకులాలు ఉ . డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జనాభాలో ఎస్సీల శాతం పరంగా 27.66% (4.28 లక్షలు)తో తొలి స్థానంలో ఉంది. రెండో స్థానంలో ప్రకాశం 27.15% (4.94 లక్షలు) మూడో స్థానంలో ఏలూరు 24.71% (5.17 లక్షలు)మంది ఉన్నారు. అత్యల్పంగా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 0.54% మాత్రమే ఎస్సీ జనాభా ఉంది. ఎస్సీల జనసంఖ్య పరంగా తిరుపతి జిల్లాలో 5.61 లక్షలు, నెల్లూరు జిల్లాలో 5.47 లక్షలు, ఏలూరు జిల్లాలో 5.17 లక్షల మందితో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.ఏపీ జనాభాలో ఎస్టీల శాతం పరంగా మొదటి స్థానంలో అల్లూరి సీతారామరాజు (94.40%) ఉంది. రెండో స్థానంలో పోలవరం జిల్లా 71.73 శాతం, మూడో స్థానంలో పార్వతీపురం మన్యం 30.53 శాతంతో ఉన్నాయి.

# బందరులో పీతల హేచరీ ఏర్పాటు

**మచిలీపట్నం, మే 19:** మత్స్యకారులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అన్ని రకాలైన కార్యక్ర మాలూ చేపడుతుందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. మంగళవా రం మచిలీపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'మత్స్యకారుల సేవ' కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల్లో ఎక్కడా లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేట నిషేధ భృతిని మత్స్యకారులకు తొలిసారిగా ప్రకటించింది సీఎం చంద్రబాబు నాయుడే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొలుత బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు డీజిల్ సబ్సిడీ కోసం నాడు నడకుదిటి నరసింహారావు కృషి చేశారని వివరించారు.మత్స్యకారులకు వేట నిషేధ భృతి ఏకంగా రూ. 20 వేలకు పెంచామని కొల్లు రవీంద్ర వివరించారు. తనకు మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసునన్నారు. రూ.4,000తో ప్రారంభించిన వేట నిషేధ భృతిని రూ.20 వేల వరకు పెంచిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రూ.260 కోట్లు మత్స్యకార భరోసా పథకంతో మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమన్నారు.



మత్స్యకారుల జీవితాలను నాశనం చేసేలా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి జీవో నెం.217 తీసుకొస్తే.. దానిని కూటమి ప్రభుత్వం రాగానే రద్దు చేసిందని తెలిపారు.కృష్ణా జిల్లాలో 18 వేల మంది మత్స్యకారులకు వేట నిషేధ భృతిని అందించామని ఎక్సైజ్ శాఖ మంత్రి వివరించారు. డీప్ సీ బోట్స్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.20 కోట్లు కేటాయించినా.. ఇక్కడ సదుపాయాలు లేవన్నారు. సీ వీడ్ (సముద్రపు నాచు) పండించడం ద్వారా కూడా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో రూ.75 లక్షల వ్యయంతో పీతల హేచరీ ఏర్పాటు చేయబో తున్నామని ప్రకటించారు. మత్స్యకారులు 250 బోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు చెప్పడం హర్షణీయం అన్నారు.

# 22 నిమిషాల్లోనే అత్యంత కచ్చితత్వంతో పాక్‌పై దాడులు

**న్యూ ఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా 2025 మే 6, 7 తేదీల మధ్య రాత్రి కేవలం 22 నిమిషాల్లోనే అత్యంత కచ్చితత్వంతో పాక్‌పై దాడులు చేశా మని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఆనాడు (12 నెలల క్రితం) సైని కపరమైన కచ్చితత్వం, సమాచార నియంత్రణ, దౌత్య సంకేతాలు, ఆర్థిక సంకల్పాలను కలగ లిపి 'స్మార్ట్ పవర్' అనే ప్రశ్నకు భారత్, ప్రపం చానికి పాక్షిక సమాధానాన్ని ఇచ్చిందన్నారు. భారత్ దృష్టిలో స్మార్ట్ పవర్ అంటే దేశ రక్షణ, అభివృద్ధి, ప్రపంచ దేశాల మధ్య మన ప్రభావాన్ని పెంచుకోవడానికి సైనిక, ఆర్థిక బలాలను తెలివిగా, వ్యూహాత్మకంగా ఉపయో గించడమే అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం దిల్లీలోని రక్షణ రంగ అధ్యయన సంస్థ సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్‌లో 'భద్రత నుంచి శ్రేయస్సుకు: సుస్థిర జాతీయ వృద్ధికి స్మార్ట్ పవర్' అనే అంశంపై నిర్వహిం చిన సెమినార్‌లో భారత ఆర్మీ చీఫ్ ప్రసం గించారు. ఆపరేషన్ సిందూర్ ఒక సాధారణ సైనిక చర్య కాదని, అది భారతదేశపు సమగ్ర జాతీయ శక్తికి నిదర్శనమన్నారు. అది పాకి స్థాన్‌ను దారుణంగా దెబ్బతీసిందని, ఆ దేశం లోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసిందని ఉపేంద్ర ద్వివేది తెలిపారు. ఆపరేషన్ సిందూ ర్‌లో భారత్ సైనికపరమైన కచ్చితత్వాన్ని ప్రదర్శి ంచిందని చెప్పారు. ఈ సైనిక చర్య భారత



సేనల వ్యూహాత్మక పట్టుదలకు నిదర్శన మన్నారు. గతేడాది ఆపరేషన్ సిందూర్‌ను అద్భుతంగా అమలు చేసినందుకు భారత సాయుధ దళాలను ఆయన అభినందిం చారు. ఉద్దేశపూర్వకంగానే ఆపరేషన్ సిందూ ర్‌ను ఆపేశాం "ఆపరేషన్ సిందూర్ అనేది దీర్ఘకాలంగా ఉన్న సంప్రదాయ వ్యూహాత్మక భావనను ఛేదించింది. సైనిక చర్యను పూర్తిచే శాక, అది ఉద్దేశపూర్వకంగా, ప్రణాళి కాబద్ధంగానే ఆగిపోయింది. 88 గంటల సైనిక చర్య అనంతరం ఉద్దేశపూర్వకంగా ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయడం అనేది, సైనిక కదలికను వ్యూహాత్మక చర్యగా ఎప్పుడు మార్చాలో కచ్చితత్వంతో తెలిసిన భారత సేనల చాకచక్యానికి సంపూర్ణ నిదర్శనం" అని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. వనరుల కోసం పవర్ పాలిటిక్స్ "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వనరులపై పట్టు కోసం కొన్ని దేశాలు పవర్ (సైనిక శక్తితో) పాలిటిక్స్ చేస్తున్నాయి. ఈ అంశమే పలు ప్రపంచ దేశాల పెంచుతోంది. అశాంతికి కారణమవుతోంది. కూటముల మధ్య వైరుధ్యాల ను క్రియేట్ చేస్తోంది. నేడు మన చుట్టూ ఉన్న ప్రపంచం మనకు మరింత సంక్లిష్టమైన సంకేతాలను పంపుతోంది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు పెరిగి, దేశాలన్నీ సంపన్నవంతంగా మారితే యుద్ధాలు, గొడవలు రావని గతంలో చెప్పారు. కానీ, నేడు ఆ నమ్మకం అబద్ధమైంది. ఇప్పుడు దేశాలు శాంతిగా ఉండాల్సింది పోయి తమ సైనిక, రాజకీయ బలంతో ఎదుటి దేశాల సంపదను, వ్యాపారాలను లాక్కోవడానికి యత్నిస్తున్నాయి" అని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. బలవంతపు చర్యలకు సాధనాలుగా వాణిజ్యం, సప్లై చైన్లు "వాణిజ్యం, సప్లై చైన్‌లు, డిజిటల్ అనుసంధానం వంటివి దేశాలను సంఘర్షణకు తావులేనంతగా పరస్పరం ఆధారపడేలా చేస్తాయనే దృఢమైన సిద్ధాంతంతో 21వ శతాబ్దం ప్రారంభమైంది. కానీ విచిత్రంగా, దేశాలను ఏకం చేస్తాయని భావించిన వాణిజ్యం, సప్లై చైన్‌లే ఇప్పుడు బలవంతపు చర్యలకు కీలక సాధనాలుగా మారాయి. సెమీకండక్టర్ల పరిమిత లభ్యత, ప్రపంచ దేశాల రక్షణ వ్యయాలు పెరుగుతుండటం, హార్ముజ్ జలసంధి వద్ద నిత్యం ఏర్పడుతున్న అంతరాయాలు అనేవి నేడు ప్రపంచ సమస్యలుగా మారాయి. సెమీకండక్టర్లు ప్రపంచ దేశాల చేతుల్లో ఒక సాంకేతిక వస్తువుగానే కాకుండా, ఎదుటి దేశాలను బ్లాక్‌మెయిల్ చేయడానికి, తమను తాము కాపాడుకోవడానికి ఉపయోగించే రాజకీయ, సైనిక ఆయుధంగా మారాయి" అని భారత ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు. రక్షణ ఖర్చును భారంగా భావించకూడదు "ఇప్పుడు దేశ రక్షణ, దేశ సంపద/అభివృద్ధి మధ్య ఎటువంటి సరిహద్దులు లేవు. ఈ రెండు అంశాలు పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ దేశాల రక్షణ బడ్జెట్ వ్యయం 2.7 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఈ వ్యయం ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల మొత్తం ఖర్చు కంటే చాలా ఎక్కువ. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలు కేవలం సాయుధ దళాలపైనే కాకుండా పారిశ్రామిక ఉత్పత్తి, పరిశోధనా వ్యవస్థలు, ప్రభుత్వాల పాలనా నిర్మాణాలపైనా ఒత్తిడిని, డిమాండ్లను పెంచుతున్నాయి. రక్షణ రంగం కోసం చేసే ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థకు భారంగా భావించకూడదు. దేశం ఆర్థికంగా ఎదిగి, సంపదను సృష్టించాలంటే మొదట దేశానికి రక్షణ, శాంతిభద్రతలు ఉండటమే అత్యంత ప్రాథమిక అవసరం" అని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చెప్పారు.

# విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చు

**చెన్నై, మే 19:** మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలి న్ తమిళనాడులో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్లు చేశారు. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చని అన్నారు. ముందస్తు ఎన్నికలకు డీఎంకే శ్రేణులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా సెక్రటరీలతో ఎంకే స్టాలిన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. డీఎంకేలోని సీని యర్ నేతలు కూడా విజయ్ ప్రభు త్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండదని అంటున్నారు. ఆదివారం డీఎంకే పార్టీ సీని యర్ నేత, తిరుచెందూర్ ఎమ్మెల్యే అనిత రాధా కృష్ణన్ ఓ కార్యక్రమంలో మాట్లా డుతూ.. విజయ్ ప్రభుత్వం నాలుగు లేదా ఆరు నెలల్లో కుప్పకూలుతుందని అన్నారు. మళ్లీ ఎంకే స్టాలిన్ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ఎప్పుడు.. ఏమైనా జరగొచ్చు..2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలిచింది. విజయ్ రెండు స్థానాల్లో విజయం సాధించటంతో.. ఓ స్థానానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం టీవీకే ఎమ్మెల్యేల సంఖ్య 107 మాత్రమే. వీసీకే, సీపీఐ, సీపీఎమ్, ఐయూఎమ్ఎల్, కాంగ్రెస్ మద్దతుతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 25 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్‌కి తమ మద్దతు తెలిపారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్ వైపు వెళ్లినా లాభం



లేకపోవచ్చు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డా ని స్పీకర్ లేదా కోర్టు ఎప్పుడైనా వారిని డిస్ క్వాలిఫై చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి కూటమిలోని పార్టీలే విజయ్ ప్రభుత్వానికి దిక్కు. డీఎంకే పార్టీ కూటమిలో ఏ చిన్న కలకలం సృష్టించినా ప్రభుత్వం కుప్పకూలిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం కూటమిలో ఉన్న వీసీకే పార్టీ డీఎంకే నేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమిలో భాగస్వామిగా ఉంది. టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా ఉన్నప్పుడు.. వీసీకే పార్టీ టీవీకేకు మద్దతు ప్రకటించింది. టీవీకేకు మద్దతు ఇచ్చినంత మాత్రాన తాము డీఎంకే కూటమిని వీడినట్లు కాదని, తమ పొత్తు కొనసాగుతుందని వీసీకే స్పష్టం చేసింది. వీసీకే సాయంతో విజయ్ ప్రభుత్వాన్ని డీఎంకే ఎప్పుడైనా కూల్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మమతా బెనర్జీకి షాక్.. పోటీ నుంచి తప్పుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి.

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గ తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జహంగీర్ ఖాన్ పార్టీ అధినేత మమతా బెనర్జీకి షాక్ ఇచ్చారు. మే 21న జరగనున్న రీపోలింగ్ నుంచి తాను వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన నామినేషన్‌ను ఉపసం హరించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. నియోజకవర్గ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జహంగీర్ ఖాన్ చెప్పారు. తాను ఫల్తా నియోజకవర్గ బిడ్డనని, ఈ ప్రాంతమంతా శాంతియుతంగా ఉండి అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు జహంగీర్ పేర్కొన్నారు. ఫల్తా అభివృద్ధికి ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నారని.. అందుకే తాను పోటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. టీఎంసీ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్ణయంతో మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది. మరోవైపు మే 21న



జరిగే ఎన్నికల్లో బీజేపీ తరఫున దేబాంగ్శు పాండా, కాంగ్రెస్ తరఫున అబ్దుర్ రజాక్ మొల్లా, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరఫున శంభు నాథ్ కుర్మి పోటీ పడనున్నారు. రీపోలింగ్ ఎందుకంటే.. ఏప్రిల్ 29న రెండో దశ ఎన్నికల్లో భాగంగా ఫల్తా అసెంబ్లీ నియోజకవర్గానికి పోలింగ్ జరిగింది. మొత్తం 285 పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలు బూత్‌ల వద్ద అల్లర్లు చోటుచేసుకున్నాయి.

# వీధి కుక్కల తరలింపు ఆదేశాలు కొనసాగుతాయ్

**న్యూ ఢిల్లీ :** బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్క లను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీ ంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. కుక్కల దాడు ల తీవ్రతను, ముఖ్యంగా పసిపిల్లలపై జరు గుతున్న దాడులను ఏమాత్రం విస్మరించలేమని తెలిపింది. వీటి ముప్పు లేకుండా జీవించే హక్కు పౌరులకు ఉందని నొక్కి చెప్పింది. దేశవ్యా ప్తంగా వీధి కుక్కల తొలగింపునకు సంబంధించి 2025 నవంబర్‌లో తాము జారీ చేసిన ఆదేశా లను సవరింబోమని స్పష్టం చేసింది. జంతు హక్కుల కార్యకర్తలు దాఖలు పిటిషన్లు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్?వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. అలాగే తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. 'బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల సంచారం తీవ్ర ఆందోళనకరంగా మారింది. గౌరవప్రదమైన జీవన హక్కు అంటే కుక్కల దాడుల భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా. ఈ విషయంలో రాష్ట్రాలు కేవలం ప్రేక్షకుల్లా ఉండలేవు. దేశవ్యాప్తంగా పిల్లలు,



వృద్ధులు, విదేశీ పర్యాటకులు కూడా వీధి కుక్కల దాడులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు తమ శారీరక శక్తి లేదా అదృష్టం మీద ఆధారపడి బతకాల్సిన సమాజాన్ని రాజ్యాంగం ఊహించలేదు. వీధి కుక్కల జనాభాను అరికట్టేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలి' అని ధర్మాసనం పేర్కొంది. ప్రతి జిల్లాలో జంతు జనన నియంత్రణ కేంద్రంభారత జంతు సంక్షేమ బోర్డు) ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను కచ్చితంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తిస్థాయి జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రాల జనసాం ద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే మరిన్ని ఏబీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా కోర్టు సూచించింది. అంతే కాకుండా జాతీయ రహదా రుల పై సంచరించే పశువుల సమ స్యను కాలపరిమితిలో పరిష్కరిం చాలని సుప్రీంకోర్టు ఆదేశించి ంది. ఈ సమస్యపై పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. వీధి పశువులను నియంత్రి ంచేందుకు పనికిరాని పాత రవాణా ఆదేశించింది. హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలువీధి కుక్కల నిర్వహణ సమస్యను ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న సంబంధిత హైకోర్టులు పర్యవేక్షించాలని ఆదేశించింది. ఈ విషయంలో తమ ఆదేశాలను అమలు జరిగేలా చూసేందుకు అన్ని హైకోర్టులు సుమోటోగా విచారణ చేపట్టాలని పేర్కొంది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టువిషయంలో తమ ఆదేశాలను అమలు జరిగేలా 7లోపు తమ పరిధిలోని హైకోర్టులకు అమలు నివేదికలు సమర్పించాల ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా నివేదిక సమర్పించాలని పేర్కొంది. దేశంలోని హైకోర్టులు నవంబర్ 17లోపు సమగ్ర అమలు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. గతేడాది నవంబర్ 7న వీధి కుక్కల దాడులు పెరుగుతు న్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టింది. అప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, క్రీడా ప్రాంగణాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తొలగించాలని ఆదేశించింది. పట్టుకున్న వీధి కుక్కలను మళ్లీ అదే ప్రాంతంలో వదలకూడదని కూడా స్పష్టం చేసింది. స్థానిక సంస్థలు వీధి కుక్కలను పట్టుకుని టీకాలు, శస్త్రచికిత్సలు చేసిన అనంతరం గుర్తించిన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల బెడదను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆదేశాలకు దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

# భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుంది

**న్యూ ఢిల్లీ :** భారత్‌లో ఎవరూ అడ్డుకోలేనటువంటి తీవ్ర మైన ఆర్థిక తుపాను రాబోతుందని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరిం చారు. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలు విఫల మవుతు న్నాయని, ఆ తర్వాత వాటిల్లే భారీ నష్టాన్ని సామాన్యుడే ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నా రు. రాయ్‌బరేలీలో ఓ సభలో పాల్గొన్న రాహు ల్, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుబట్టారు. శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని దుయ్యబట్టా రు. పౌరులను విదేశీ ప్రయా ణాలను తగ్గించుకో మని కోరుతున్న ప్రధాని, తాను మాత్రం తరచూ విదేశాలకు వెళు తున్నారని విమర్శించా రు. సమస్య పెట్రోల్, విద్యుత్ వాహనాలతో కాదని, అది ద్రవ్యోల్బ ణంతో అని ప్రధాని అర్థం చేసుకోవాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుని




దేశాన్ని రక్షించాలని కోరారు. "భారీ ఆర్థిక తుపాన్ రాబోతోంది. దీన్ని ఎవరూ అడ్డుకోలేరు. అంత తీవ్రమైన ఆర్థిక తుపాన్ రాబోతోంది. అది ఎంతపెద్దది అంటే మీరు, నేను మన జీవితంలో ఎప్పుడూ చూడలేనంత పెద్దది. దెబ్బ ఎవరికి తగులుతుంది? అంబానీ, అదానీలకు తగలదు. వాళ్లు తమ ప్యాలెస్‌లో కూర్చుని ఉంటారు. వాళ్ల ప్యాలెస్‌ల చుట్టూ భద్రత ఉంటుంది. భారత రైతుకు, కార్మికుడికి, యువతకు, చిన్న వ్యాపారస్థులకు, చిన్న పరిశ్రమలకు దెబ్బతగులుతుంది. ఏవైతే ఉపాధిని కల్పిస్తాయో, వాటికి నష్టం కలగన ుంది. ఇప్పుడు మేం చెప్తున్నాం నెలల ముందు నుంచే నేను చెప్తున్నాను. ఆర్థిక తుపాన్ వస్తోం ది, సిద్ధం కావాలి అని. ప్రజలకు భారీ దెబ్బ తగలబోతోంది, పెట్రోల్ ధరలు పెరగబో తున్నాయని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకబో తోందని చెబుతున్నాను. వాళ్లేమో (బీజేపీ) రాహుల్ గాంధీకి ఏం అవగాహన లేదని అంట ున్నారు. ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం చెలరేగడంతో మన ఇంధన సరఫం ాలను ఇరాన్ నిలిపివేసింది. ఫలితంగా దేశవ్యా ప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. పెట్రోల్, డీజిల్‌ను పొదుపుగా వాడుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని మోదీ ప్రజలకు సలహా ఇస్తున్నారు. కానీ, మరుసటి రోజే మోదీ స్వయంగా విదేశాలకు వెళ్తున్నారు."--రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేతప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపుప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని మార్చకపోతే దేశం మనుగడ సాగించలేదని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయ వాస్తవాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన లోపించడం వల్లే ఎంజీఎన్‌ఆర్‌ఈ జీఏ వంటి గ్రామీణ సామాజిక భద్రతా కార్యక్రమాలు పూర్తిగా రద్దు అవుతున్నాయని, చిన్న రైతులు ఆర్థికంగా నాశనమవుతారని హెచ్చరించారు.

# ఉత్తరాఖండ్ మాజీ సీఎం బీసీ ఖండూరి కన్నుమూత



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి మేజర్ జనరల్ (రిటైర్డ్) భువన్ చంద్ర ఖండూరి సుదీర్ఘ అస్వస్థతతో మంగళవారంనాడు కన్నుమూశారు. ఆయన వయస్సు 91 సంవత్సరాలు. మాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఉత్తరాఖండ్ రాజకీయాల్లో ప్రముఖ నేతగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన ఖండూరి మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ సహా పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతగా ఖండూరి 2007 నుంచి 2009 వరకూ, తిరిగి 2011 నుంచి 2012 వరకూ రెండు సార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. 2009లో రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ స్థానాల్లో పార్టీ ఓడిపోవడంతో నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేశారు.

# రష్యా చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన అమెరికా..




**రష్యా:** ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. చాలా దేశాల్లో చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చమురు వినియోగంపై అనేక ఆంక్షలు అమలవుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రపంచానికి కొంత ఊరట కలిగేలా అమెరికా నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలుకు అనుమతించింది. రష్యా చమురు కొనుగోలుపై ఉన్న ఆంక్షల్ని అమెరికా ట్రెజరీ శాఖ తాత్కాలికంగా ఎత్తివేసింది. 30 రోజులపాటు రష్యా నుంచి చమురు కొనొచ్చని తెలిపింది. ఇరాన్ వార్ సందర్భంగా ఇటీవల రష్యా చమురు కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆ గడువు ముగియడంతో మళ్లీ రష్యా చమురుపై మళ్లీ నిషేధం విధించింది. ఇప్పుడు మళ్లీ ఆ నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. కానీ, ఇక్కడే ఒక మెలిక పెట్టింది. చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశాలు, పేద దేశాలు, అత్యవసర పరిస్థితి ఎదుర్కొంటున్న దేశాలు మాత్రమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలని సూచించింది. అలాగే, రష్యాతో చమురు కొనుగోలుకు కొత్తగా ఎలాంటి ఒప్పందాలు చేసుకోకూడదు. కొత్తగా దిగుమతి చేసుకోకూడదు. ఈ నిర్ణయం ఇప్పటికే రష్యా నుంచి బయల్దేరిన చమురు నౌకలకు మాత్రమే వర్తిస్తుందని అమెరికా తెలిపింది.

# భారత్‌కు కీలక ఆయుధాలు, పరికరాల సరఫరాకు అమెరికా గ్రీన్ సిగ్నల్

**న్యూ ఢిల్లీ :** భారత్ అమ్ములపొదిలో ఉన్న అపాచీ హెలి కాప్టర్లు, హోవిట్జర్ ఫిరంగులకు నిర్వహణ, మద్ద తుపరమైన సర్వీసులను అందించే ప్రతిపా దనలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. భారత్‌కు రూ.1,909 కోట్లు (198. 2 మిలియన్ డాలర్లు) విలువైన అపాచీ హెలి కాప్టర్ల పరికరాలు, సపోర్ట్ సర్వీసులను అంది స్తామని వెల్లడించింది. ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల నిర్వహణకు మద్దతును అందించే ప్రతిపాదనకూ అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన అంచనా వ్యయం దాదాపు రూ.2,217 కోట్లు (230 మిలియన్ డాలర్లు). భారత్ వద్దనున్న అపాచీ హెలికాప్టర్ల సర్వీసింగ్‌కు బోయింగ్ కంపెనీ, లాక్‌హీడ్ మార్టిన్, హోవిట్జర్ ఫిరంగుల సర్వీసిం గ్‌కు యూకేలోని క్యుంబ్రియాకు చెందిన బీఏఈ సిస్టమ్స్ కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తాయని అమె రికా విదేశాంగ శాఖ పేర్కొంది. భారత్ మా ప్రధాన రక్షణ భాగస్వామి'అపాచీ హెలికాప్టర్ల ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సాంకేతిక డేటా, ప్రచు రణలు, సిబ్బంది శిక్షణ,సహాయక సేవలను



తమకు అందించాలని భారత్ కోరింది. ఇందుకోసం అమెరికా ప్రభుత్వం, కాంట్రాక్టర్ల సహాయాన్ని అభ్యర్థించింది. దీంతోపాటు ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల దీర్ఘకాలిక నిర్వహణలోనూ సహాయాన్ని అందించాలని భారత్ విన్నవించింది. ఆ ఫిరంగుల అనుబంధ వస్తువులు, విడి భాగాలు, మరమ్మతు, శిక్షణ, సాంకేతిక సహాయం, లాజిస్టిక్స్ విభాగాల్లో సహకరించాలని భారత్ కోరింది. ఈ ప్రతిపాదనలకు మేం ఆమోదం తెలిపాం. చేసే లక్ష్యంతో ఈ సహకా రాన్ని అందిస్తున్నాం. మేం భారత్‌ను ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక పురోగతికి దోహదపడే ప్రధాన రక్షణ భాగస్వామిగా భావిస్తు న్నాం. దాని భద్రతను మెరుగు పర్చేందుకే ఈ సాయం చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్ ముప్పులను ఎదుర్కొనేలా భారత్ సామర్థ్యం ఇనుమడిస్తుంది. ప్రాంతీయ ముప్పులకు అడ్డుకట్ట పడుతుంది. భారత్‌కు ఈ సహాయక సేవలను అందిస్తున్న ఫలితంగా అమెరికా రక్షణ సంసిద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు' అని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. భారత్ వద్ద ఎన్ని అపాచీలు ఉన్నాయి? భారత రక్షణ దళాల వద్ద మొత్తం 28 అత్యాధునిక అపాచీ హెలికాప్టర్లు ఉన్నాయి. వీటిలో 22 హెలికాప్టర్లు వాయుసేన వద్ద, 6 హెలికాప్టర్లు ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ వద్ద ఉన్నాయి. అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థతో వేర్వేరు సమయాల్లో చేసుకున్న ఒప్పందాల ప్రకారం ఒక్కో హెలికాప్టర్ ధర మారుతూ వచ్చింది. తొలి 22 అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు 2015లో భారత్ - అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. అవన్నీ 2020 నాటికే డెలివరీ అయ్యాయి. వీటన్నింటిని వాయుసేనకే అందించారు. ఇక 2025 జులైలో 3 అపాచీ హెలికాప్టర్లు, 2025 డిసెంబరులో మరో 3 హెలికాప్టర్లను భారత్ కొనుగోలు చేసింది. 2025 సంవత్సరం నాటికి ఈ హెలికాప్టర్ల రేట్లు గణనీయంగా పెరిగాయి. ఆ రూ.4,168 కోట్లు (930 మిలియన్ డాలర్లు). అంటే ఒక్కో హెలికాప్టర్ ధర దాదాపు రూ.860 కోట్ల నుంచి రూ.948.5 కోట్లు ఉంటుంది. ఈ ఒప్పందంలో హెలికాప్టర్లే కాకుండా వాటి విడిభాగాలు, అత్యాధునిక లాంగ్‌బో రాడార్‌లు, హెల్‌ఫైర్ క్షిపణులు, ఆయుధ సామగ్రి, పైలట్ల శిక్షణ కూడా కలిసి ఉన్నాయి. చైనా బార్డర్‌లో హోవిట్జర్ ఫిరంగులుభారత సైన్యం వద్ద మొత్తం 145 ఎం777 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగులు ఉన్నాయి. వీటిలో 25 ఫిరంగులు నేరుగా అమెరికా/బ్రిటన్ నుంచి వచ్చాయి. చేసింది.

## మహిళా రూపంలో దర్శనమిచ్చే హనుమ - ప్రపంచంలోనే ఏకైక క్షేత్రం- గిరిజాబంధ్ మందిర్ విశేషాలివే!

సాధారణంగా హనుమంతుడు అన్ని ఆలయాల్లో ఒంటరిగానే దర్శమిస్తాడు. వేద విద్యాభ్యాసం కోసం సువర్చలను వివాహం చేసుకున్నప్పటికీ హనుమ ఎక్కడ సతీ సమేతంగా కూడా దర్శనమివ్వడు. హనుమ ప్రతిచోటా బ్రహ్మచారి గా, పురుష రూపంలోనే పూజలందుకుంటాడు. కానీ, ఒక చోట మాత్రం హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు.







**'మాతా హనుమాన్' మందిర్**

ఆజన్మ బ్రహ్మచారి అయిన హనుమను మహిళా రూపంలో అలంకరించి 'మాతా హనుమాన్'గా పూజించే ఆలయమే 'గిరిజాబంధ్ హనుమాన్' క్షేత్రం. ప్రపంచంలో హనుమ మహిళా రూపంలో దర్శనమిచ్చే ఏకైక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్‌లో ఉంది. ఈ ఆలయంలో హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. సుమారు 10,000 సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**ఆసక్తి కలిగించే హనుమ స్వరూపం**

హనుమంతుడు అనగానే మనకు గుర్తొచ్చే పరాక్రమ రూపానికి భిన్నంగా, మాతృత్వంతో కూడిన మహిళా రూపంలో స్వామి దర్శనమివ్వడం నిజంగా విశేషం. ఛత్తీస్‌గఢ్‌లోని రతన్ పూర్ మహా మాయా దేవి క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అటువంటి శక్తి పీఠం ఉన్న చోట హనుమంతుడు కూడా మహిళా రూపంలో ఉండవెనుక చరిత్ర ఉంది. అదేమిటో చూద్దాం.

**స్థల పురాణం**

పూర్వం ఈ ప్రాంతాన్ని పరిపాలించే పృథ్వీదేవ జు అనే రాజుకు కర్మ వశాత్తు కుష్ఠు వ్యాధి సోకింది. అప్పుడు ఆ రాజు కుష్ఠు వ్యాధి నుంచి విముక్తి కోసం హనుమంతుని ప్రార్థిస్తాడు. కొన్ని రోజుల తర్వాత హనుమంతుడు రాజుకు స్వప్నంలో కనిపించి, తన విగ్రహం ఉన్న ఉనికిని తెలుపుతాడు. హనుమ తన విగ్రహాన్ని వెతికి తీసుకు వచ్చి ఆలయాన్ని నిర్మించమని రాజును ఆదేశించాడంట. హనుమ చెప్పిన ప్రకారం పృథ్వీ రాజు సైన్యాన్ని పంపించి వెతికించగా హనుమ చెప్పిన ప్రదేశంలో మహిళా రూపంలో ఉన్న విగ్రహం లభించిందంట!

**విగ్రహ ప్రతిష్ఠ చేసి ఆలయం నిర్మించిన పృథ్వీరాజు**

సైన్యం తెచ్చిన విగ్రహాన్ని చూసి పృథ్వీరాజు ముందు కొంత ఆశ్చర్యపోయినా, హనుమంతుని లీలావిశేషాలపై ఉన్న నమ్మకంతో గొప్ప ఆలయాన్ని నిర్మించి మహిళా రూపంలో వానరవీరుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాడంట! ఆనాటి నుంచి ఈనాటి వరకు హనుమ ఈ గిరిజాబంధ్ ఆలయంలో మహిళా రూపంలోనే పూజలందుకుంటున్నాడు.

**ఆలయ విశేషాలు**

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామి భుజాల మీద రామలక్ష్మణులు ఉంటారు. ఆలయంలో హనుమ మూలమూర్తి మహిళ ధరించే కుంకుమ, ముక్కుపుడక, కొంగు తదితర అలంకరణలతో శక్తిస్వరూపిణిగా దర్శనమివ్వడం విశేషం. స్వామి పాదాల కింద అహిరావణుడు, అణచి వేయబడి ఉంటారు.

**పూజోత్సవాలు**

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం త్రికాల పూజలు జరుగుతాయి. మంగళవారం, శనివారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు నిర్వహిస్తారు. ఇక శ్రీరామనవమి, హనుమజ్జయంతి వంటి పర్వదినాలు ఇక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

**దర్శన ఫలం**

హనుమంతుడు మహిళా రూపంలో దర్శనమిచ్చే ఈ ఆలయంలో స్వామికి సింధూర పూజ జరిపించుకోవడం వల్ల సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. అలాగే ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన తమలపాకు పూజ చేయించడం వల్ల కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయని అంటారు. సంతానం లేని వారు, మొండి వ్యాధులతో బాధపడేవారు గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే సత్వర ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం.

**ఎలా చేరుకోవాలి?**

ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్?లో కొలువైన గిరిజాబంధ్ హనుమాన్ ఆలయానికి చేరుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి.
మనం కూడా గిరిజాబంధ్ హనుమాన్ ఆలయాన్ని దర్శించి ఆరోగ్య ఐశ్వర్యాలు పొందుదాం. జై శ్రీరామ్!
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## చిన్న వయసులోనే "చర్మం ముడతలు" పడుతోందా? - కారణాలు ఇవే కావచ్చట!



కొంతమందికి చిన్నవయసులో ముఖం ముడతలు పడుతుంది. దీనివల్ల వారు వయసు మళ్లిన వారిలా కనిపిస్తుంటారు. ముఖంపై ముడతలు రావడానికి కాలుష్యం, ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. వీటికి తోడు మనం రోజు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలకు కారణమవుతాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం !మోతాదుకు మించి వద్దు : షుగర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమ ందిలో చర్మం ముడతలు పడుతుందని చెబుతు న్నారు. మోతాదుకు మించి షుగర్ తీసుకోవడం వల్ల చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం మొదలవుతుందని వివరిస్తున్నారు. శరీరంలోని అన్ని చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఈ ప్రక్రియ వేగవంతమవుతుం దని పేర్కొంది.'అపరాధ భావం'తో బాధ పడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపణులు!వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు : చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగిన పరిమాణంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది బరువు పెరుగుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారని.. ఫలితంగా, వీటి ద్వారా లభించే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి అందవని పేర్కొంటున్నారు. ఈ యాసిడ్స్ చర్మం యవ్వనంగా ఉండేందుకు, మెదడు చురుగ్గా పని చేయడానికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచిస్తున్నారు. అందుకే, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలనూ అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా ఒమేగా-3, ఒమేగా-6 పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు.. చర్మంలోని వాపును తగ్గించి దృఢమైన, యవ్వనమైన ఛాయను ఇస్తాయని పేర్కొంది.ఒక పక్కకే నిద్రపోతున్నారా?: ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి ఒక పక్కకే తిరిగి పడుకునే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతే కానీ, ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని మాత్రం ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే, శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించచదృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుం మేలని సలహా ఇస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కాకతీయుల కళా వైభవానికి అద్దం 'కూసుమంచి గణపేశ్వర' క్షేత్రం- ఒక్క దర్శనంతో కొండంత ఆపదలు దూరం!


మహాదేవుడు వెలసిన ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలుగా ఉన్నప్పటికీ కొన్ని ఆలయాల చారిత్రక నేపథ్యం కారణంగా అవి ఎంతో ప్రసిద్ధి చెందాయి. పిలిస్తే పలికే దైవం శివుడు. కాసిని నీళ్లతో అభిషేకం చేస్తే చాలు వరాలిచ్చే దైవం భోళాశంకరుడు. తన భక్తులను ఆపదల నుంచి గట్టెక్కించే ఈశ్వరునికి ఎందరో రాజులు ఆలయాలు నిర్మించి తమ భక్తిని చాటుకున్నారు. అలాంటి ఓ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఓ ఆలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.శివ భక్తులు ఈ రాజులుకాకతీయుల కాలంలో శివాలయాల నిర్మాణం విస్తృతంగా జరిగింది. కాకతీయ రాజులు శివ భక్తులు కావడంతో, అనేక ప్రాంతాల్లో శివాలయాలను నిర్మించి ఆ ఈశ్వరునిపై తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. కాకతీయులు శివాలయాలను, ఆ ఆలయాల్లో ప్రతిష్టించిన శివలిం గాలను తమ దైన శైలిలో రూపొందించారు. అందువలన ఆ ఆలయాలను చూడగానే అవి కాకతీయుల కాలం నాటివని చెప్పవచ్చు. ఆ విధంగా కాకతీయుల నిర్మాణశైలిలో ఆకట్టుకునే శివాలయమే కూసుమంచి శివాలయం. అలనాటి కాకతీయుల వైభవాన్ని చాటే ఈ ఆలయ విశేషాలు చూద్దాం. కూసుమంచి శివాలయం ఎక్కడుంది? కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఈనాటికీ విరాజిల్లుతున్నాయి. అలాంటి క్షేత్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో వెలసిన 'కూసుమంచి' శివాలయం కూడా ఒకటి. ఈ ఆలయాన్ని గణపతిదేవుడు నిర్మించినట్టు ఆలయంలో లభించే శాసనాల ఆధారంగా తెలుస్తోంది.విజయాలకు కృతజ్ఞతగాకూసుమంచి రామలి ంగేశ్వర స్వామి ఆలయాన్ని 11-12వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారు. కాకతీయుల రాజైన గణపతి దేవునికి శివుడంటే అపారమైన భక్తి. యుద్ధాలలో తనకి అనేక విజయాలను కట్టబెట్టిన స్వామి వారి పట్ల కృతజ్ఞతతో ఆయన ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చెబుతారు. గణపతిదేవుడు కాలంలో కూసుమంచి రామలింగేశ్వరస్వామిగా పూజలందుకున్న శివుడు, గణపతిదేవుని తరువాతి కాలంలో ఆయన పేరును కలుపుకుని 'గణపేశ్వర స్వామి'గా ప్రసిద్ధిచెందాడు.ఆలయ నిర్మాణ శైలిగణపేశ్వరాలయం కూసుమంచి బస్ స్టాండ్ నుండి 1.7 కి.మీ దూరంలో ఉంది. కాకతీయులు రాజ్య అవసరాల కోసం, ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం నిర్మించిన ఆలయాలలో ఒకానొక పురాతన చారిత్రక






ఆధారమే ఈ కూసుమంచి గణపేశ్వరాలయం. ఈ ఆలయంలో ప్రకటితమయ్యే కాకతీయుల శిల్పరీతి అతి ప్రాచీనమైనదే కాకుండా అత్యంత విశిష్టమైనది కూడా! ఈ ఆలయ నిర్మాణంలో సిమ్మెంటు సున్నం వంటి పదార్థాలు వాడకుండా కేవలం రాళ్లను అనుసంధానం అంటే ఇంటర్ లాకింగ్ విధానంలో నిర్మించడం విశేషం. పెద్ద పెద్ద రాళ్లకు గాడులూ, కూసాలు పద్ధతిలో బిగింపు చేయడం ద్వారా ఆలయాన్ని మొత్తం నిర్మించారు.ఆలయ విశేషాలుగణపేశ్వర ఆలయం అలనాటి కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. రాతి పలకల వేదికను ఒకదానిపై ఒకటి వరుసలుగా పేరుస్తూ ఆలయాన్ని నిర్మించడం విశేషం. ఆలయంలోని స్తంభాలను కూడా అదే తరహాలో ఒక దానిపై ఒకటి నిలుపుతూ వారు చేసిన నిర్మాణం అద్భుతం. ఎటువంటి ఆధునిక నిర్మాణ పరికరాలు లేని ఆ రోజుల్లో ఇంతటి గొప్ప నిర్మాణం చేసిన ఖ్యాతి కాకతీయులకు దక్కుతుంది. గర్భాలయంలోని ప్రతిష్టించిన అందమైన శివలింగం కాకతీయుల శిల్పకళా వైభావానికి అద్దం పడుతున్నాయి.ఇతర ఉపాలయాలుగర్భాలయంలో గణపేశ్వర స్వామిని దర్శించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువైన ఇతర ఉపాలయాలు కూడా భక్తులు దర్శించుకుంటారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ ప్రాంగణంలో పార్వతీదేవి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వారికి కూడా ఉపాలయాలున్నాయి. ఇక క్షేత్ర పాలకుడైన హనుమంతుని ఆలయం కూడా ఆలయ ప్రాంగణంలోనే ఉంది. ఆధ్యాత్మిక ఆనందంచుట్టూ కొండలు, ప్రకృతి సౌందర్యం మధ్య నెలకొని ఉండే ఈ ఆలయం ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. అందుకే ఈ ఆలయం ఆధ్యాత్మికంగానే కాకుండా చారిత్రక పర్యాటక చెందింది.పూజోత్సవాలుశివుడికి సోమవారం అంటే ఇష్టం కనుక ఇక్కడ ఈ రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల రద్దీ కూడా సోమవారం రోజు ఎక్కువగా వుంటుంది. ఇక గణపేశ్వరం క్షేత్రంలో ప్రధాన పండుగ మహాశివరాత్రి. 'మహాశివరాత్రి' సందర్భంగా ఇక్కడ విశేష పూజలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా ఆంధ్రప్రాంతం నుంచి కూడా భక్తులు విశేషంగా తరలి వస్తారు. ఇక కార్తిక మాసం నెల రోజుల పాటు ఆలయంలో దీపోత్సవాలు జరుగుతాయి.ఎలా చేరుకోవాలి?తెలంగాణలోని ఖమ్మం పట్టణానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఖమ్మం నుంచి గణపేశ్వరం చేరుకోవడానికి బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.
ఒక్క దర్శనంతో కొండంత ఆపదలను కూడా తొలగించే దేవునిగా గణపేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. గణపేశ్వర స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం.మనం కూడా గణపేశ్వర స్వామిని దర్శించి అభీష్ట సిద్ధిని పొందుదాం. ఓం నమః శివాయముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

## "ఫిజియోథెరపీ" కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ - దరఖాస్తుకు చివరి తేదీ ఎప్పుడంటే?



అన్ని జబ్బులూ మందులతోనే నయం కావు. కొన్నింటికి మెడిసిన్స్?తో పాటు థెరపీ తప్పనిసరి. వివిధ సమస్యలతో సతమతమయ్యే వారు, నొప్పులతో ఇబ్బందులు పడుతున్నవారు త్వరగా ఉపశమనానికి ఫిజియోథెరపీని ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడీ నైపుణ్యం ఉన్నవారికి డిమాండ్ పెరుగుతోంది. ఈ ఫిజియోథెరపీ కోర్సులను జాతీయ స్థాయిలో పలు సంస్థలు అందిస్తున్నాయి. ఇవన్నీ కామన్ ఎంట్రెన్స్ ద్వారా అడ్మిషన్లు కల్పిస్తున్నాయి. ఇటీవలే ఇందుకోసం నోటిఫికేషన్? వెలువడింది. మరి ఆ వివరాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందామా?కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ సంస్థలు నడుస్తున్నాయి. అందువల్ల మేటి బోధనతోపాటు మెరుగైన వసతులను ఆశించవచ్చు. అంతేకాక కోర్సు చివరిలో క్యాంపస్ రిక్రూట్?మెంట్ ద్వారా కొలువులు పొందొచ్చు. ఇంటర్? అర్హతతోనే వీటికి అప్లై చేసుకోవచ్చు. ఇందుకోసం నిర్వహించే ప్రవేశ పరీక్షను పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీ నిర్వహిస్తోంది.
కోర్సులవివరాలు :బ్యాచిలర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ (బీవోటీ)బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ)బ్యాచిలర్ ఇన్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ (బీఏఎస్ఎల్‌పీ)
బ్యాచిలర్ ఇన్ ప్రోస్థటిక్స్ అండ్ ఆర్థోటిక్స్ (బీపీవో)బీఏఎస్ఎల్‌పీ కోర్సు ఇంటర్న్‌షిప్?తో కలిపి నాలుగు సంవత్సరాలు. మిగతా కోర్సుల వ్యవధీ నాలుగేళ్లే. బీపీవో కోర్సుకు మాత్రం అదనంగా 6 నెలల ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. బీవోటీ, బీపీటీ కోర్సులకు మాత్రం కాల వ్యవధి సంవత్సరం. ఈ సమయంలో స్టైపెండ్ చెల్లిస్తారు.కోర్సులను అందించే సంస్థలు :నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటివ్ డిజెబిలిటీస్, కోల్‌కతా
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజటటబిలిటీస్, చెన్నై
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీస్వామీ వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రెయినింగ్ అండ్ రిసెర్చ్, కటక్
అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, కోల్‌కతాఅలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, సికింద్రాబాద్అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, ముంబయిసీఆర్‌సీ, పట్నాసీఆర్‌సీఎస్ఆర్ఈ, గువాహటి
పరీక్ష విధానం :ఎగ్జామ్ 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి ఒక గంట. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఇంటర్? సిలబస్ నుంచే వస్తాయి. నెగిటివ్ మార్కు లేవు.ముఖ్య వివరాలు :అర్హతలు :బైపీసీ పూర్తి చేసినవారు అన్ని కోర్సులకు అర్హులు. కానీ కొన్ని సంస్థలు మాత్రం ఎంపీసీ పూర్తిచేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాయి. బీఏఎస్ఎల్‌పీ కోర్సుకు మాత్రం ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసినవారూ దరఖాస్తు చేయవచ్చు. ఏ సంస్థకైనా, ఏ కోర్సుకైనా ఓబీసీ, జనరల్ విభాగాలకు చెందినవారికి కనీసం యాభై శాతం మార్కులు సాధించాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మార్కుల శాతంలో రిలాక్సేషన్ ఉంటుంది. డిసెంబర్ 31, 2026 నాటికి 17 సంవత్సరాలు పూర్తి కావాలి. గరిష్ఠ వయసు నిబంధన లేదు.ర్సన్స్ విత్ మల్టిపుల్ డిజటటబిలిటీస్, చెన్నై
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీస్వామీ వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రెయినింగ్ అండ్ రిసెర్చ్, కటక్
అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, కోల్‌కతాఅలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, సికింద్రాబాద్అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, ముంబయిసీఆర్‌సీ,
పరీక్ష విధానం :ఎగ్జామ్ 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి ఒక గంట. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఇంటర్? సిలబస్ నుంచే వస్తాయి. నెగిటివ్ మార్కు లేవు.ముఖ్య వివరాలు :అర్హతలు :బైపీసీ పూర్తి చేసినవారు అన్ని కోర్సులకు అర్హులు. కానీ కొన్ని సంస్థలు మాత్రం ఎంపీసీ పూర్తిచేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాయి. బీఏఎస్ఎల్‌పీ కోర్సుకు మాత్రం ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసినవారూ దరఖాస్తు చేయవచ్చు. ఏ సంస్థకైనా, ఏ కోర్సుకైనా ఓబీసీ, జనరల్ విభాగాలకు చెందినవారికి కనీసం యాభై శాతం మార్కులు సాధించాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మార్కుల శాతంలో రిలాక్సేషన్ ఉంటుంది. డిసెంబర్ 31, 2026 నాటికి 17 సంవత్సరాలు పూర్తి కావాలి. గరిష్ఠ

# ఇల్లందు ప్రభుత్వ వైద్యులను ఘనంగా సన్మానించిన ఎన్. హెచ్.ఆర్. సి ఆ డబ్ల్యు. ఈ. వో సభ్యులు



**ఇల్లెందు న్యూస్ :-** ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ చైర్మన్ ఎండి మోహనుద్దీన్, జిల్లా డి సి హెచ్ డాక్టర్ రవిబ బును, ఇల్లందు ప్రభుత్వ సూపరెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ ను డాక్టర్ రామ్ నివాస్ భగత్,డాక్టర్ దేవేందర్, డాక్టర్ సింధు,డాక్టర్ సుధా,డాక్టర్ మాధురి డాక్టర్ చరిష్మాల లకు స్వీట్లు తినిపించి, పూల బొకేలు అందించి శాలువాల ను కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 19న అంతర్జాతీయ కుటుంబ వైద్యుల దినోత్సవం జరుపుకుంటామని వారు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రాథమిక స్థాయి నుంచి వైద్య సేవలనందిస్తూ రోగులకు వారి కుటుంబాలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ విశిష్ట సేవలను అందిస్తున్న వైద్యులను గుర్తించి గౌరవించడం ఈ దినోత్సవ యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలిపారు. శరీరంలో ఏ భాగమైన ఇబ్బంది పెట్టినప్పుడు వెంటనే వైద్యులను కలుస్తామని నిరంతరం వారు మనల్ని సంరక్షిస్తారని నివారణ ఆరోగ్య చర్యలు తీసుకుంటారని వారు తెలిపారు.2010లో ప్రపంచ కుటుంబ వైద్యుల సంస్థ అధికారికంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించిందని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం కుటుంబ వైద్యులు పడుతున్న శ్రమను వారి అంకిత భావాన్ని గుర్తించి అభినందించడం సత్కరించడం మనందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలని తెలిపారు.ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్టమైన అంశాన్ని తీసుకొని ఈ దినోత్సవం జరుపుకుంటామని నేడు కుటుంబం వైద్యుల దినోత్సవం అనే అంశాన్ని తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. "వైద్యో నారాయణ హరి "మన పూర్వీకులు అన్నారంటే వైద్యులు దేవుళ్ళు అని దేవునితో సమానంగా ప్రజలు చూసుకుంటారని చూసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి అండ్ డబ్ల్యు ఈ ఓ సభ్యులు కొనుకుల సత్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ శిరీషా, ఇల్లందు మండల అధ్యక్షురాలు శ్రావణి విజయ, లావణ్య,ఎండి అభి, జాయింట్ సెక్రెటరీ. వి. నరసింహారావు, ఈసీ మెంబర్ మదగాని నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాలను ఇలా తాగితే ఆరోగ్యానికి డబుల్ బెనిఫిట్



పాలలో కాల్షియం, ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో దానిని సంపూర్ణ ఆహారంగా భావిస్తారు. అయితే పాలను ఉదయం తాగాలా? రాత్రి తాగాలా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. దీనికి సమాధానం వ్యక్తి ఆరోగ్యం, అవసరాలపై ఆధారపడి ఉంటుంది.ఆయుర్వేదం ప్రకారం పాలను కూర్చొని కాకుండా నిలబడి తాగడం మంచిదని చెబుతారు. ఇలా తాగడం వల్ల పాలు శరీరంలో సులభంగా జీర్ణమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గోరువెచ్చని పాలను నిలబడి తాగితే జీర్ణవ్యవస్థపై మంచి ప్రభావం పడుతుంది.అలాగే ఆయుర్వేదంలో చెప్పే వాత, పిత్త దోషాలను సమతుల్యం చేయడంలో పాలు సహాయ పడతాయని భావిస్తారు. గోరువెచ్చని పాలు శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, కండరాలు, కీళ్లకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీంతో కీళ్ల నొప్పులు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.ఉదయం పాలు తాగితే ప్రయోజనాలు:ఉదయం పాలు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లలు, యువకులు, వ్యాయామం చేసే వారికి ఇది మంచిది.ప్రయోజనాలు:శరీరానికి తక్షణ శక్తి అందిస్తుందికండరాల పెరుగుదలకు సహాయపడుతుంది బరువు పెరగా లనుకునే వారికి ఉపయోగకరం పిల్లల ఎదుగుదలకు మేలు చేస్తుంది అయితే కొందరికి ఉదయం పాలు తాగితే కడుపు బరువుగా అనిపించడం, గ్యాస్ సమస్య రావచ్చు.రాత్రి పాలు తాగితే ప్రయోజనాలు:ఆయుర్వేదం, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రాత్రి గోరువెచ్చని పాలు తాగడం ఆరోగ్యానికి మరింత మంచిదిగా భావిస్తారు.ప్రయోజనాలు:మంచి నిద్రకు సహాయపడుతుందిఅలసటను తగ్గిస్తుంది ఎముకలను బలంగా ఉంచుతుంది

జీర్ణక్రియ మెరుగుపడుతుంది ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుంది నిద్రపోయే ముందు 30 నుంచి 60 నిమిషాల ముందు గోరువెచ్చని పాలు తాగితే మరింత ప్రయోజనం ఉంటుంది.ఎప్పుడు తాగితే మంచిది?పిల్లలు, క్రీడాకారులు, బరువు పెరగాలనుకునేవారు ఉదయం తాగవచ్చు.మంచి నిద్ర, జీర్ణక్రియ, ఆరోగ్యం కోసం రాత్రి పాలు తాగడం మంచిది. గుర్తుంచుకోవాల్సిన విషయాలు:పాలను గోరువెచ్చగా తాగడం ఉత్తమం భోజనం చేసిన వెంటనే పాలు తాగకండిలాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి ఎక్కువగా పాలు తాగడం మంచిది కాదు.


# పుచ్చలపల్లి సుందరయ్య కు ఘనంగా నివాళులు అర్పించిన ఇల్లందు సిపియం పార్టీ శ్రేణులు





**ఇల్లందు న్యూస్ :-**విప్లవ ధ్రువ తార పేదల పేదల పెన్నిధి స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మంగళవారం ఇల్లందు సిపిఎం పార్టీ శ్రేణులు ఘనంగా ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు సిపిఎం పార్టీ ఆద్వర్యం లో కొత్త బస్టాండ్ వద్ద గల సుందరయ్య స్థూపం వద్ద, భూ పోరాట కేంద్రం దేవుల పల్లి యాకయ్య నగర్ లలో జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం జరిగిన సభలలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పుచ్చలపల్లి సుందరయ్య వీరోచితంగా పోరాడిన ఘనుడని వారు తెలిపారు.భూస్వామ్య కుటుంబం లో ఉన్నత సామాజిక వర్గం లో పుట్టిన సుందరయ్య తన పేరు లోని రెడ్డి ని తొలగించి తన ఆస్తి వాటాను సైతం పేదలకు పంపిణీ చేసిన ఘనుడు ఆయన అన్నారు. పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందని పెళ్ళికి ముందు కుటుంబ నియంత్రణ పాటించిన సుందరయ్య,లీలావతి ఆదర్శ దంపతులు అని కొనియాడారు. పార్లమెంట్ కు సైకిల్ పై సాదా సీదా గా వెళ్ళిన నిడంబరుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఆయన అని అన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ పార్టీ సీనియర్ నేత వరంగంటి రాజ మొగిలి జెండా ఆవిష్కరణ చేశారు.సుందరయ్య అనేక సందర్భాల్లో జైలు జీవితం గడిపిన విప్లవ ధ్రువ తార అమర జీవి సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు,సుల్తానా, ఖాదర్, సర్వన్ కుమార్,మరియా, కోడెమం బోస్, సత్య నారాయణ కోరి, కడారి వెంకటమ్మ,నాగరాజు, పల్లి సుజాత, వెంకన్న, వీర భద్రం,సంతోష,కోటమ్మ, నీల రాణి, ఆర్ బీ జే రాజు, పూల్ కుమారి, వజ్జ సురేష్,లక్ష్మణ్ పాసి, హుస్సేన్, నయీం బెగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాగి బాటిల్‌లో నీళ్లు తాగుతున్నారా? ఈ తప్పులు మాత్రం చేయొద్దు



రాగి బాటిల్‌లో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తారు. అందుకే రోజూ రాగి బాటిల్ లేదా గ్లాసులో నీళ్లు తాగుతారు. కొంతమంది రాత్రంతా రాగి పాత్రలో నీటిని ఉంచి, ఉదయం పరగడుపున తాగుతారు. ఇలా తాగడం వల్ల జీర్ణక్రియ బాగా పని చేయడం, రోగనిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని చెబుతారు.

అయితే, రాగి బాటిల్‌ను సరైన విధంగా ఉపయోగించకపోతే ఆరోగ్య సమస్యలు రావచ్చు. కొన్ని తప్పుల వల్ల శరీరంలో రాగి మోతాదు ఎక్కువై వికారం, కడుపు సమస్యలు వంటి ఇబ్బందులు కలగొచ్చు. అందుకే రాగి నీరు తాగేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.నిమ్మరసం వంటి పదార్థాలు కలపొద్దుచాలామంది రాగి బాటిల్ లోని నీటిలో నిమ్మరసం కలిపి తాగుతారు. కానీ ఇలా చేయడం మంచిది కాదు. నిమ్మకాయలో ఉండే ఆమ్లం రాగితో కలిస్తే ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉంది. దీంతో వికారం, వాంతులు, కడుపు అసౌకర్యం వంటి సమస్యలు రావచ్చు.

చాలా వేడి లేదా చాలా చల్లని నీళ్లు పోయొద్దురాగి బాటిల్‌లో చాలా వేడి నీళ్లు లేదా చాలా చల్లని నీళ్లు పోయకూడదు. ఇలా చేయడం వల్ల రాగి గుణాలు మారే అవకాశం ఉంటుంది. అందుకే సాధారణ ఉష్ణోగ్రతలో ఉన్న నీటినే రాగి బాటిల్‌లో నిల్వ చేయడం మంచిది.రోజంతా రాగి నీళ్లు తాగొద్దురోజంతా రాగి బాటిల్ లోని నీటినే తాగడం కూడా మంచిది కాదు. ఎక్కువగా రాగి నీరు తాగితే శరీరంలో రాగి మోతాదు పెరిగి వికారం, వాంతులు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

ఎంత తాగాలి?రాత్రి రాగి పాత్రలో నీటిని ఉంచి, ఉదయం కొద్దిగా తాగితే సరిపోతుంది. రోజుకు 250 నుంచి 500 మిల్లీలీటర్ల వరకు మాత్రమే రాగి నీరు తాగడం మంచిది. ఎక్కువగా తాగితే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఇల్లందు పట్టణంలోని 8,15వ వార్డుల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఇల్లందు మునిసిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్





**ఇల్లందు న్యూస్ :-** పట్టణంలోని 8,15వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ను పరిశీలించేందుకు ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మంగళవారం 8, 15వ వార్డు లలో పర్యటించారు. 15వ వార్డు కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి తోకలిసి ఆ వార్డులో మంగళవారం పర్యటించారు. 15 వార్డులో 8 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరయ్యాయి. అందులో ఐదు ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేసుకోగా మిగితా 3 ఇండ్లను కాంట్రాక్టర్ తీసుకొని బేసు మట్టం వరకు పూర్తిచేసి పారిపోయినట్లు సదరు లబ్ధిదారులు చైర్పర్సన్ కౌన్సిలర్ ముందు వాపోయారు. దీంతో స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఆ మూడు ఇండ్లను మీరే నిర్మించుకోవాలని దానికి సంబంధించిన డబ్బులు తమ అకౌంట్లో పడతాయని చైర్ పర్సన్ హామీ ఇచ్చారు. అనంతరం ఎనిమిదో వార్డు లో అవార్డు కౌన్సిలర్ రేఖా స్వరూప రవిశంకర్ తో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను పరిశీలించారు. ఈ వార్డులో 8 ఇండ్లు మంజూరు కాగా 6 ఇండ్లు పూర్తయ్యాయని మిగతా రెండు పూర్తయ్యే దశలో ఉన్నాయని చైర్ పర్సన్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని 24 వార్డులలో సుమారు 440 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 70 శాతం పూర్తి అయ్యాయని మిగతా 30% నిర్మాణ దశలో అసంపూర్తిగా మిగిలిపోయాయని లబ్ధిదారులు ఆర్థిక పరిస్థితి బాగోలేనందున అవి నిలిచిపోయినట్లు వారు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 24 వార్డులలో 17 వార్డులలో క్షేత్రస్థాయికి వెళ్లి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ దశలను పరిశీలించినట్లు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ పేర్కొన్నారు. ఇంకా ఏడువార్డులను పరిశీలించి పూర్తయిన ఇండ్ల వివరాలను అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్ల పరిస్థితిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి నివేదికను అందించనున్నట్లు చైర్పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర వెంట ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి & 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మెటాలో భారీ లేఆఫ్‌లు.. 10 శాతం ఉద్యోగులపై వేటు వేసేందుకు రంగం సిద్ధం..




ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ మాతృసంస్థ అయిన మెటా మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. కంపెనీ నిర్మాణాన్ని పూర్తిగా ఏఐ-కేంద్రితంగా మార్చే ప్రయత్నాల్లో భాగంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించనుంది. అలాగే సుమారు 7,000 మంది ఉద్యోగులను ఏఐ ప్రాజెక్ట్‌లకు బదిలీ చేయనున్నట్టు వార్తలు వచ్చాయి (వీమ్షు శ్రీుఎశీటటం 2026).మెటా తన సంస్థ ఉద్యోగుల్లో దాదాపు పది శాతం మందిపై మే 20వ తేదీన వేటు వేయనుంది. ప్రస్తుతం కంపెనీలో సుమారు 78,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ కోతలతో సుమారు 8,000 మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. అలాగే 7 వేల మందిని కొత్త ఏఐ ఆధారిత ప్రాజెక్ట్‌ల్లోకి బదిలీ చేయనున్నారు. అంటే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు మెటా నిర్ణయంతో ప్రభావితం కాబోతున్నారన్నమాట. అలాగే ఈ ఏడాది చివర్లో మరికొంత మందిని తొలగించేందుకు మెటా యాజమాన్యం సిద్ధమవుతున్నట్టు సమాచారం మెటా ప్రస్తుతం ఏఐలో విస్తృతంగా పెట్టుబడులు పెడుతోంది 2028 నాటికి ఏఐ రంగంలో డేటా సెంటర్ల ఏర్పాటు కోసం 600 బిలియన్ డాలర్లు వెచ్చించాలని మెటా ప్రణాళిక రూపొందించింది. ఈ క్రమంలోనే ఉద్యోగుల సంఖ్యను బాగా తగ్గించుకుని వ్యయ నియంత్రణల చర్యలు చేపడుతోంది. 2022లో 11 వేల మంది ఉద్యోగులను తొలగించిన మెటా, 2023లో 10 వేల మందిని విధుల్లో నుంచి తీసేసింది.

# అధిక మొత్తంలో యూరియా విక్రయాలపై తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘించిన డీలర్ లైసెన్స్ సస్పెన్షన్**



**ఏలూరు, మే 19:**తేదీ 19.05.2026 న ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా, కే.ఆర్.పురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.జి. బుజ్జిబాబు, కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి శ్రీ ఆర్. బాలాజీ సంయుక్తంగా పెదరవిగూడెం గ్రామంలోని వీ/o రమేష్ ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు 2025 మరియు 2026 సంవత్సరాల ఏప్రిల్ నెలలలో నమోదైన యూరియా విక్రయాల వ్యత్యాసాలను పరిశీలిస్తూ, ఏలూరు జిల్లాలోని 50 మంది ఎరువుల డీలర్ల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో రమేష్ ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ దుకాణం రికార్డులను పరిశీలించగా, గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 60 యూరియా బస్తాలు మాత్రమే విక్రయించగా, ప్రస్తుత సంవత్సరం అదే నెలలో 1,552 బస్తాల విక్రయాలు ఈ-పాస్ యంత్రంలో నమోదైనట్లు గుర్తించారు.విచారణలో భాగంగా, గత మార్చి నెలలో జరిగిన కొన్ని విక్రయాలను ఏప్రిల్ నెలలో ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయడం వల్ల విక్రయాల సంఖ్య అధికంగా నమోదైనట్లు తేలింది. అదేవిధంగా, ఏప్రిల్ నెలలో విక్రయించిన 580 యూరియా బస్తాలను స్థానిక రైతులైన అబ్బులు చౌదరి, సంతోష్ రెడ్డి, నరుకుళ్ల నరసింహారావు మరియు రమణా రెడ్డి తదుపరి పంట సీజన్ అవసరాల కోసం కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు వారి నివాసాల వద్ద నిర్వహించిన తనిఖీల ద్వారా నిర్ధారించారు.అధిక పరిమాణంలో యూరియా విక్రయించిన అంశంపై వీ/o రమేష్ ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ యాజమాన్యానికి సంజాయిషీ నోటీసు జారీ చేయడంతో పాటు, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు 1985 నిబంధనలను ఉల్లంఘిం చినందుకు వారి లైసెన్సును సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు తమ వాస్తవ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని, అవసరమైన సీజన్‌లోనే ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ముందస్తుగా అధిక పరిమాణంలో ఎరువులను నిల్వ చేసుకోవడం వల్ల అవసరమైన సమయంలో ఇతర రైతులకు ఎరువుల కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

భవిష్యత్తులో కూడా యూరియా లేదా డీఏపీ ఎరువులను అనవసరంగా నిల్వ ఉంచినట్లు గుర్తించిన రైతులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం యూరియా మరియు డీఏపీ ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నందున, జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, 1985 ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.

మండల వ్యవసాయ అధికారి

కుక్కునూరు

# మా అమ్మ చావుకు పోలీసుల నిర్లక్ష్యమే కారణం..

- మృతురాలు కుమారుడు సందీప్ ఆవేదన
- పోలీసుల తీరు మార్చుకోవాలి. బిఆర్ఎస్ నేత రామకృష్ణ
- పోలీసులపై ఎస్సీ కమిషన్, కు ఫిర్యాదు చేస్తా..విష్ణువర్ధన్ రెడ్డి



**కొందుర్గు మే 20 :** అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ ఓ దళిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు పట్ల పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో ఓ నిరుపేద మహిళ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం జరిగింది . మహిళా మృతికి ముమ్మాటికి పోలీసుల నిర్లక్ష్యమేనంటూ మృతురాలి కుమారుడు సందీప్ బోరున విలపించాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం తంగేళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి కుమారుడు సందీప్, మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన మృతురాలు చెన్నమ్మ, కుటుంబానికి మరో కుటుంబానికి మధ్య మంచినీటి విషయంలో గత కొన్నాళ్లుగా చిన్నపాటి గొడవలు చోటు చేసుకుంటున్నాయి ఇట్టి విషయంపై ప్రతి చిన్న విషయానికి పదేపదే మాపై గొడవ పడి మమ్మల్ని అవమానిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు సందీప్ తెలిపారు. మాపై పదేపదే గొడవ పడుతున్న వారికి అధికార పార్టీ నాయకుల అండ ఉండడంతో పోలీసులు, కూడా వారు చెప్పుడు మాటలు విని మేము ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకపోవడంతో ఇక మాకు న్యాయం జరగదేమోనని చెన్నమ్మ, ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని సందీప్, బోరున విలపించాడు, మా ఫిర్యాదుపట్ల పోలీసులు స్పందించి వారిపై చర్యలు తీసుకుని ఉండుంటే ఈరోజు మా అమ్మ బ్రతికి ఉండేది అంటూ సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఎస్సీ, ఎస్టీ, కమిషన్, కు ఫిర్యాదు చేస్తా..విష్ణువర్ధన్ రెడ్డి**

అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ.. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కుటుంబానికి కారణమైన పోలీస్ అధికారులపై తీసుకునేందుకు ఎస్సీ ఎస్టీ కమిషన్, కు ఫిర్యాదు చేస్తానని భారతీయ జనతా పార్టీ నాయకులు, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తంగేళ్లపల్లి గ్రామంలోని ఓ దళిత కుటుంబంలో జరిగిన ఘటనపై పోలీసుల తీరు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీసులే అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తుంటే.. సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అంటూ.. ఆయన మండిపడ్డారు. బాధిత కుటుంబానికి అన్యాయం చేసిన పోలీసులపై చర్యలు తీసుకునేంత వరకు బాధితులకు అండగా ఉంటానని విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు.

**- పోలీసుల తీరు మార్చుకోవాలి. బిఆర్ఎస్ నేత రామకృష్ణ**

అధికారం ఎవరికి శాశ్వతం కాదు.. పోలీసులు కాంగ్రెస్ పార్టీనే శాశ్వతం అని అనుకుంటున్నారు. అది కరెక్టు కాదు పోలీసులు పార్టీలకు అతీతంగా అందర్నీ సమానంగా చూస్తూ అందరికీ సమాన న్యాయం చేయాలని కొందుర్గు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ తెలిపారు. మృతురాలు చెన్నమ్మ, పిర్యాదు చేసిన రోజే ఇరువురిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చింటే ఈరోజు చెన్నమ్మ, ప్రాణాలతో ఉండేది కానీ పోలీసులు, గ్రామంలో రాజకీయ నాయకుల ఒత్తిడిలకు గురై బాధితులకు అన్యాయం చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకొని పార్టీలకతీతంగా ప్రజలకు న్యాయం చేయాలని రామకృష్ణ, కోరారు.

# ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ప్రభుత్వాన్ని కోరిన హనుమంత ముదిరాజ్

**పరిగి మే 20 :** ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ - టీజీఎస్ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు, ప్రభుత్వంలో విలీనంపై అన్ని సంఘాల నాయకులు సమావేశమై సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. పీఆర్సీ అంశాన్ని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో వీలైనంత చేయాలని టిజేయంయు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్, కోరారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక దినోత్సవం మే 1న అన్ని



యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులతో మాట్లాడుతూ మొదట మీరు ప్రభుత్వంలో విలీనం కావాలా? యూనియన్ ఎన్నికలు కావాలా? అనేదానిపై రాతపూర్వకంగా మీ ఎండి, కి రాసి ఇవ్వండి మీరు ఏది చేయమంటే అది చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. టీజీఎస్ఆర్టీసీలోని అన్ని యూనియన్లు వ్రాతపూర్వకంగా మొదట ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరడం జరిగింది కానీ ఇప్పటివరకు ప్రభుత్వంలో విలనం చేయకపోవడంతో ఆర్టీసీ ఉద్యోగులందరూ విలియం కోసం ఎదురు చూస్తున్నారు. ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి ఉప ముఖ్య మంత్రిలు రవాణా శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ప్రభుత్వంలో వీలనం చేయాలని హనుమంతు ముదిరాజ్, ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసీలో విలీన కమిటీలో యూనియన్లు లేకపోవడంతో అక్కడ కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ ఇబ్బందులు కలగవద్దు అంటే ముందుగానే యూనియన్ల ప్రతినిధులతో కమిటీ వేస్తే అన్ని విధాల బాగుంటుందని హనుమంతు ముదిరాజు ప్రభుత్వాన్ని కోరారు.

# వేసవిలో ముఖంపై అధికంగా కనిపించే వైట్ హెడ్స్.. కారణాలు ఏంటి..

వేసవి కాలంలో ముక్కుపై చిన్న చిన్న తెల్లని మొటిమలు ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. ఈ సమస్యను చాలా మంది ఎదుర్కొనే ఉంటారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో చర్మంలో ఆయిల్ ఉత్పత్తి కూడా అధికమవుతుంది. దీంతో ముఖ్యంగా ముక్కు భాగంలో వైట్‌హెడ్స్ ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి సాధారణ మొటిమల్లా కనిపించినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇన్‌ఫ్లమేటరీ యాక్నేగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వైట్‌హెడ్స్ అనేవి చర్మ రంధ్రాలు ఆయిల్, మృత చర్మ కణాలు, బ్యాక్టీరియాతో మూసుకుపోయినప్పుడు ఏర్పడతాయి. బ్లాక్‌హెడ్స్‌లా బయటకు తెరిచి ఉండకపోవడంతో ఇవి తెల్లని లేదా చర్మరంగు గడ్డల్లా కనిపిస్తాయి. ముఖ్యంగా వేసవిలో వేడి, చెమట, తేమ కలిసి ఈ సమస్యను మరింత పెంచుతాయి.కారణాలు ఇవే..వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా చర్మంలోని సెబేషియస్ గ్రంథులు ఎక్కువగా ఆయిల్ ను విడుదల చేస్తాయి. ఈ అదనపు ఆయిల్ దుమ్ము, మృత కణాలతో కలిసిపోవడంతో రంధ్రాలు సులభంగా మూసుకుపోతాయి. ఫలితంగా ముక్కుపై వైట్‌హెడ్స్ ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.చెమట కూడా ఈ సమస్యలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి చెమట అవసరమే అయినప్పటికీ, అధిక తేమ ఉన్న వాతావరణంలో అది సరిగా ఆవిరి కాక చర్మంపై మలినాలను



బంధిస్తుంది. దీని వల్ల పోర్స్ మరింత బ్లాక్ అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా ముక్కు భాగం టీ-జోన్ లో ఉండటంతో అక్కడ ఆయిల్ గ్రంథులు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ముక్కు భాగం సహజంగానే ఎక్కువ ఆయిలీగా ఉంటుంది. పైగా అక్కడి రంధ్రాలు కొంచెం పెద్దవిగా ఉండటం వల్ల మలినాలు త్వరగా పేరుకుపోయి మొటిమలకు దారితీస్తాయని చర్మ నిపుణులు వివరిస్తున్నారు.ఇలా చేయవద్దు..అలాగే ముఖాన్ని పదేపదే చేతులతో తాకడం, చెమట తుడుచుకోవడం కూడా బ్యాక్టీరియా వ్యాప్తికి కారణమవుతుంది. ఇది వైట్‌హెడ్స్‌ను మరింత తీవ్రమయ్యేలా చేస్తుందని చెబుతున్నారు. వైట్‌హెడ్స్ నివారణకు కఠినమైన ట్రీట్మెంట్స్ కంటే మృదువైన, క్రమబద్ధమైన చర్మ సంరక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు రెండు సార్లు మైల్డ్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేయడం ద్వారా అదనపు ఆయిల్, దుమ్ము తొలగించవచ్చు. అయితే చర్మాన్ని అతిగా రుద్దడం లేదా గట్టిగా క్లీన్ చేయడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. ఇక వారంలో ఒకటి లేదా రెండు సార్లు సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేయడం ద్వారా మృత కణాలు తొలగి పోర్స్ శుభ్రపడతాయి. అయితే అతిగా ఎక్స్‌ఫోలియేషన్ చేస్తే చర్మం ఇరిటేట్ అయ్యే ప్రమాదం ఉంటుంది.రోజూ తగినంత నీళ్లను తాగాలి..అదే విధంగా వేసవిలో హెవీ క్రీమ్స్, ఆయిల్ బేస్డ్ ఉత్పత్తులకు బదులుగా ఆయిల్-ఫ్రీ మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్స్ ఉపయోగించడం మంచిదని సూచిస్తున్నారు. అలాగే తగినంత నీరు తాగడం ద్వారా చర్మంలోని ఆయిల్ బ్యాలెన్స్ మెరుగుపడుతుందని చెబుతున్నారు. వైట్‌హెడ్స్‌ను చేతులతో నొక్కి పగలగొట్టడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల బ్యాక్టీరియా చర్మంలో లోతుగా వెళ్లి ఇన్‌ఫ్లమేషన్, మచ్చలు లేదా గాయాలకు దారితీయవచ్చని పేర్కొంటున్నారు. సాధారణ చర్మ సంరక్షణతో తగ్గకపోతే లేదా వైట్‌హెడ్స్ తరచూ వస్తుంటే చర్మ వైద్యులను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు. అవసరమైతే చర్మానికి సరిపోయే ప్రత్యేక ట్రీట్మెంట్స్ లేదా మందులు సూచిస్తారు. వేసవి వేడి, చెమట, అధిక ఆయిల్ ఉత్పత్తి కలిసి వైట్‌హెడ్స్‌కు అనుకూల పరిస్థితులు సృష్టిస్తాయి. అయితే సరైన స్కిన్‌కేర్ అలవాట్లు వరకు నియంత్రించవచ్చు.

# వంశీకృష్ణ పై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు




**పరిగి టౌన్ మే 20 :** బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పై అనుచిత వాక్యాలు చేసిన మహా న్యూస్ వంశీకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పరిగి పోలీసులకు ఫిర్యాదు చేసిన పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ అంతి గారి సురేందర్, ఖుదా వంద్ పూర్ గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, పూడూరు మండల బిఆర్ఎస్ నాయకులు, మంచన్పల్లి ఆనంద్, టి20 ఛానల్ సీఈవో మహ్మద్ రఫిక్, బహుజన నాయకులు మక్తల సింగం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కుటుంబసభ్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా వార్తలు ప్రసారం చేస్తున్నారంటూ మహాన్యూస్ చానల్ ప్రతినిధి వంశీకృష్ణ,పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా, మీడియా స్వేచ్ఛ పేరిట అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వంశీకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ఉప సర్పంచ్ బాలు, రూపీఖాన్ పేట్ వార్డు మెంబెర్ ఆంజనేయులు, మేడికొండ వార్డు మెంబెర్ నగేష్,చిట్యాల సర్పంచ్ అభ్యర్థి గడ్డమీది రాజు, చిలపూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మహేష్, ఆర్ఎస్పి సైన్యం రాయికంటి పవన్ కుమార్, చిట్యాంపల్లి శ్రీకాంత్,రామకృష్ణ, రూప్సింగ్ తండా వెంకట్, చిగురల్ పల్లి అనంతయ్య, రంగాపూర్ మహ్మద్ వాలి, మహ్మద్ వాషిమ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

- నివాళులర్పించిన పరిగి సిపిఎం నాయకులు



**పరిగి మే 20 :** భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత, రైతాంగ--కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కొమ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా నేడు పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ...కొమ్రేడ్ సుందరయ్య దేశ రాజకీయాల్లో నిస్వార్థ నాయకుడిగా, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన మహానేతగా నిలిచారని తెలిపారు. పేదలు, రైతులు, కార్మికులు, అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం, సామాజిక సమానత్వం కోసం కట్టుబడి పనిచేయడం సుందరయ్య జీవితం మనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు సమస్యలు, కార్మికుల ఇబ్బందులపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుందరయ్య ఆశయ సాధనే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,ఎండీ హబీబ్, సత్తయ్య, లాలయ్య, విజయ్, మహబూబ్, ఆసిద్, బసప్ప, రమేష్ ,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.?

# సామాజిక కార్యకర్త సాదియా బేగంకు జాతీయ గుర్తింపు




**వికారాబాద్ మే 20 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సామాజిక సేవా రంగంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ సామాజిక కార్యకర్త, సాదియా బేగంకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూవ్‌మెంట్, సంస్థ, వికారాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సాదియా బేగం, ను నియమించింది. కేంద్ర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కలిగిన ఈ సంస్థ, భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సాదియా బేగం సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ ప్రత్యేక అభినందన పత్రాన్ని అందజేసింది. గత కొంతకాలంగా వికారాబాద్ జిల్లాలో మహిళల హక్కుల కోసం, యువతలో సామాజిక చైతన్యం తీసుకురావడానికి ఆమె నిరంతరం కృషి చేస్తున్నారు. కేవలం సామాజిక సేవలోనే కాకుండా... విద్య, సంస్కృతి, క్రీడలు, మరియు అద్భుతమైన కవిత్వంతో సాహిత్య రంగంలో కూడా ఆమె తనదైన ముద్ర వేశారు.సాదియా బేగం సేవలను అభినందిస్తూ... నేషనల్ చీఫ్ సెక్రటరీ సయ్యద్ షబ్బీర్ అలీ మదానీ, జాతీయ అధ్యక్షుడు మహమ్మద్ అర్షద్ ఖాన్ ఈ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, నెటిజన్లు సాదియా బేగంకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఆమె మరిన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నారు.

# హార్మోన్ల సమస్యలు ఉన్న మహిళలు పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!

నేటి తరుణంలో హార్మోన్ల అసమతుల్యతతో బాధపడే మహిళల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మారిన జీవన విధానం,ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. అయితే హార్మోన్ల అసమతుల్యత సమస్యలు ఎదుర్కొంటున్న చాలా మంది మహిళలు నేరుగా సప్లిమెంట్స్ లేదా హార్మోన్ బ్యాలెన్సింగ్ ఉత్పత్తులవైపు వెళ్లిపోతుంటారు. శరీరం ముందుగా సిద్ధంగా లేకపోతే అలాంటి ప్రయత్నాలు ప్రయోజనం ఇవ్వకపోగా సమస్యలను మరింత పెంచే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలకు సంబంధించిన లక్షణాలను తగ్గించాలంటే ముందుగా కాలేయం (లివర్) పనితీరును మెరుగుపరచడం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. శరీరంలో ఈస్ట్రోజెన్‌ను ప్రాసెస్ చేసి బయటకు పంపే ప్రధాన బాధ్యత లివర్‌దే. మొదట లివర్ ఈస్ట్రోజెన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. తరువాత దానిని శరీరం నుంచి బయటకు వెళ్లేలా ప్యాక్ చేస్తుంది. ఈ ప్రక్రియ మందగిస్తే ఈస్ట్రోజెన్ పూర్తిగా బయటకు వెళ్లకుండా మళ్లీ శరీరంలోనే తిరుగుతుందని, దీనినే ఈస్ట్రోజెన్ డామినెన్స్ అంటారని నిపుణులు వివరిస్తున్నారు.

ఫైబర్ సమృద్ధిగా అవసరం..ఈ పరిస్థితిని సరిచేయడానికి ముందుగా గట్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. రోజుకు 25 నుంచి 35 గ్రాముల ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను మెరుగుపరచవచ్చని చెబుతున్నారు. ఇందుకు అరటి పండ్లు, మునగ ఆకులు, మెంతులు, అవిసె గింజలు వంటి ఆహారాలు ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. అయితే శరీరం ఎంతవరకు ఫైబర్‌ను తట్టుకోగలదో దాన్ని బట్టి మోతాదును నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే పెరుగు, కాంజీ, ఇంట్లో తయారుచేసిన పచ్చళ్ళ వంటి ఫెర్మెంటెడ్ ఫుడ్స్ కూడా గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. గట్ ఆరోగ్యం మెరుగైన తర్వాత లివర్‌కు అవసరమైన పోషకాలను అందించడం ముఖ్యం. గుడ్లు, షిటాకే మష్రూమ్స్‌లో ఉండే కొలిన్ లివర్ పనితీరుకు సహాయపడుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతిస్తాయి. ఆకుకూరలు, ఉడికించిన పప్పుల్లో ఉండే సహజ ఫోలేట్ కూడా ఉపయోగకరమని పేర్కొంటున్నారు. సన్‌ఫ్లవర్



గింజల్లో ఉండే విటమిన్ బి6 కూడా హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడుతుందని చెబుతున్నారు.

ఈస్ట్రోజెన్ ను మళ్లీ శోషించకూడదు..అంతేకాకుండా శరీరంలో ఈస్ట్రోజెన్ మళ్లీ శోషించబడకుండా అడ్డుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. నారింజ, యాపిల్ వంటి పండ్లలో ఉండే గ్లూకారిక్ యాసిడ్ ఈ ప్రక్రియలో సహాయపడుతుందని వెల్లడిస్తున్నారు. ఇది గట్‌లో ఉండే కొన్ని ఎంజైమ్స్‌ను అడ్డుకొని ఈస్ట్రోజెన్ మళ్లీ శరీరంలోకి వెళ్లకుండా సహాయపడుతుందని వివరిస్తున్నారు. ఇక ఈ అన్ని దశలను పాటించిన తరువాతే సప్లిమెంట్స్ గురించి ఆలోచించాలని సూచిస్తున్నారు. అనేది బ్రోకోలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి క్రూసిఫెరస్ కూరగాయల్లో ఉండే సంయోగం నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థం. ఇది ఈస్ట్రోజెన్‌ను సురక్షిత మార్గంలో విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. అయితే గట్, లివర్, ఎలిమినేషన్ వ్యవస్థ సరిగా పనిచేయకముందే ఐ×వీ తీసుకుంటే శరీరంలో ఇప్పటికే ఉన్న బ్లాకేజ్ మరింత పెరిగి లక్షణాలు తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రవీందర్ రాజకీయ ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తి దాయకం

**కొమరం భీం ఆసిఫాబాద్ : మే 19**
నేటి దేశ రాజకీయల్లోకి యువత రావాలని, యువతరాం ద్వారానే దేశ రాజకీయల్లో మార్పులు వస్తాయని ఎంతోమంది రాజకీ యవేత్తలు, మేధావులు కోరుకుంటున్నారు. చదువుకున్న యువత, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లో వస్తే అభివృద్ధికి బాటలు వేయొచ్చు అనేది నిజం. విద్యార్థి నాయకుడి స్థాయి నుండి రాజకీయ నాయకుడిగా ఎదిగిన యువకుడి ప్రస్థానం గురించి తెలుసుకుందాం. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన యువ నాయకుడు దుర్గం రవీందర్. ఒక వైపు విద్యార్థిగానే చదువుకుంటూ, మరోవైపు సీపీఐ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ లో చేరి 2009 సం,,లో రెబ్బెన మండల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నూతన జిల్లాల ఏర్పాటు అనంతరం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సీపీఐ పార్టీ మండల కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ గా - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా దుర్గం రవీందర్ తో మన లక్ష్యం న్యూస్ ముఖాముఖి నిర్వహించింది. రవీందర్ రాజకీయ ప్రయాణాన్ని వారి మాటల్లోనే తెలుసుకుందాం.

**● తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో రవీందర్ పాత్ర**

2009 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది.

**● విద్యార్థి సంఘం నాయకునిగా రవీందర్ పోరాటాలు**

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కొరకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహల్లో సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాను. సంక్షేమ వసతి గృహలో సమస్యలు పరిష్కరించాలని నిరసన నిద్ర కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా సైకిల్ జాత నిర్వహించాము. గోలేటి సింగరేణి పాఠశాలను మూసివేసే ప్రయత్నం జరిగినప్పుడు నిరాహారదీక్ష చేసి పాఠశాలను కాపాడుకోవడం జరిగింది. సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసే వరకు అనేక పోరాటాలు చేసి గోలేటి సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయించడం జరిగింది. రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత స్థలం కేటాయించి భవనం నిర్మించాలని 9 రోజులు నిరాహారదీక్ష చేసి కళాశాలకు భవనం ఏర్పాటు అయ్యేలా కృషి చేశాను. పది



సంవత్సరాల పాటు విద్యార్థుల సమస్యలపై విద్యార్థి ఉద్యమాలు నిర్వహించారు.

**● ప్రజా సమస్యలపై రవీందర్ చేసిన పోరాటం**

గోలేటి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని వివిధ సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గత 17 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నాను. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నాను, భవిష్యత్తులో ప్రజల వైపే ఉంటానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరికపై రవీందర్ అభిప్రాయంమరీనా రాజకీయ సమీకరణాల్లో భాగంగా కమ్యూనిస్టు (సీపీఐ) పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ ఇస్తున్న పిలుపును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న. జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, జిల్లా నాయకులు అనిల్ గౌడ్ , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో మంచి సంబంధాలు ఉన్నాయి. పార్టీ నియమనిబంధనలకు అనుగుణంగా ఉంటూ, పార్టీ క్రమశిక్షణకు లోబడి పని చేయడం జరుగుతుందన్నారు.

**● ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందనీ రవీందర్ అన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులు వంటి అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. మహా లక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. గత ప్రభుత్వాల మాదిరిగా కేవలం ప్రకటనలకే పరి మితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తుందనీ అన్నారు. రవీందర్ క్షేత్ర స్థాయి వరకు ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే, అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుంది.

**● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం**

కాంగ్రెస్ పార్టీలో తన అనుచర వర్గంతో సాధారణ సభ్యునిగా చేసిన రవీందర్ తక్కువ సమయంలోనే కాంగ్రెస్ పార్టీలో జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. గ్రామస్థాయి వరకు ప్రభుత్వ పథకాల పైన ప్రజలకు అవగాహన కనిపిస్తూనే, అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేయడం చేశారు. జిల్లాలో జరిగిన పలు పార్టీ సమావేశాలకు యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సమావేశాలు విజయవంతం కావడానికి తన వంతు పాత్ర పోషించారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ తీర్యాణి మండల ఇంచార్జ్ గా బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తీర్యాణి మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇటీవలే జరిగిన స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల, జిల్లా సీనియర్ నాయకుల దృష్టిని ఆకర్షించారు. రవీందర్ పనితనాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది.

**●యువతకు, ప్రజలకు రవీందర్ సూచన**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంది. యువత రాహుల్ గాంధీ నేతృత్వంలో పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను.

**● జడ్పిటిసి/ఎంపిటిసి ఎన్నికలపై రవీందర్ అభిప్రాయం**

కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే తప్పకుండా పోటీ చేస్తాను అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుంది. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు అవకాశం వస్తే తప్పకుండా రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బరిలో ఉంటానని తెలిపారు. విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేసి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేసిన యువ నాయకుడు దుర్గ రవీందర్ కి విద్యార్థులు, యువత, ప్రజలలో మంచి పేరు ఉంది. ముఖ్యంగా ప్రజల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు అనే నమ్మకం ఎంతో ఉంది. ఇలాంటి యువ నాయకుడు రానున్న కాలంలో తమ ప్రజా ప్రతినిధిగా ఉంటే బాగుంటుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని మండల ప్రజలు, యువకులు, విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పోడు రైతులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ భరోసా

**● ట్రెంచ్ పనులు నిలిపివేయాలని అటవీ అధికారులకు ఆదేశం**

**● ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యులు**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :, మే 19,**
కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో పోడు భూముల సమస్యపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు విచారణ నిర్వహించారు. చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి, దింద గ్రామాలతో పాటు బెజ్జూర్ మండలంలోని పాపన్నపేట్ గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తాము 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను అటవీ శాఖ అక్రమ ఆక్రమణలుగా చూపుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నుంచి మూడు ఎకరాల భూములపైనే కుటుంబాల జీవనోపాధి ఆధారపడి ఉందని తెలిపారు. 15 సంవత్సరాల క్రితం తవ్విన ట్రెంచ్‌లను మళ్లీ తవ్వడంతో పంట నష్టం జరుగుతోందని ఆరోపించారు.
అటవీ శాఖ అధికారులు మాత్రం ఎన్‌టీసీఏ మార్గదర్శకాల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎఫ్‌డీఓ అప్పయ్య మాట్లాడుతూ రైతుల అంగీకారంతోనే పనులు చేపట్టామని చెప్పారు.రైతుల వాదనలు విన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు పోడు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పూర్తి నివేదిక సమర్పించే వరకు ట్రెంచ్ పనులు నిలిపివేసి, ఈ ఏడాది రైతులు పంటలు సాగు చేసుకునేలా సహకరించాలని అటవీ అధికారులను ఆదేశించారు.దీనిపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కమిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపాపణపేట, దిందా, కర్జెల్లి, పోడు రైతులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సభ్యులు

**- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్.**



**ఉమ్మడి ఆదిలాబాద్ :మే 19**
:తెలంగాణ రాష్ట్ర,తెలంగాణ ఉద్యమకారులవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అ తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనా రాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్,అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను సత్వరమే ఆదుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులు దీనస్థితిలో ఉన్నారని, చాలామంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికైనా నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరామ్ ని తెలంగాణ ఉద్యమకారులవేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ ప్రణాళిక పై అవగాహన సదస్సు...

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,**
పెదపదం గ్రామంలో రైతు అవగాహన సదస్సు ప్రకృతి వ్యవసాయం, ఖరీఫ్ ప్రణాళిక గురించి సాలూరు మండలం పరిధిలోని పెదపాదం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి( ఏం. ఏ. ఓ) కె. శిరీష రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ సాగు విధానాలు, జాగ్రత్తలపై పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో నవధాన్యాల సాగు,భూమి ఉత్పాదకతను (సారాన్ని) పెంచడానికి, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవడానికి రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, నవధాన్యాల సాగును, పచ్చిరొట్ట ఎరువుల వాడకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం - నీటి యాజమాన్యం: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా 'ఎల్‌నినో' ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగంలో చిరుధాన్యాలు పంటలను ఎంచుకోవాలని సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం: రసాయనిక ఎరువుల వాడకంలో ముఖ్యంగా యూరియా అధిక వినియోగాన్ని తగ్గించి, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులను



మాత్రమే వాడాలని కోరారు. కాటన్ సాగుపై నిషేధం: ప్రభుత్వం అధికారికంగా నిషేధించిన (హెచ్.టి. కాటన్) విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత విత్తనాలు విక్రయించినా లేదా సాగు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు: ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను అన్ని రైతు సేవా కేంద్రాలలో ముందస్తుగా సిద్ధం చేశామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవ గాహన సదస్సులో గ్రామ స్థానిక రైతులు, మహిళా రైతులు మరి యు వ్యవసాయ శాఖ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాక్సింగ్ టోర్నమెంట్ మెడల్స్ అందజేసిన రాజ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్ 19 మే**
: హైదరాబాద్ లోని శ్రీ హనుమాన్ వ్యాయంశాల హైస్కూల్ గ్రౌండ్ లో సుల్తాన్ బజార్ హెచ్ వి ఎస్ కాంబాట్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 ఎన్ డి ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై ఈ బాక్సింగ్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు క్రీడలు వల్ల శరీరక దారుఢ్యంతో పాటు మానసి కొల్లాసం కలుగుతుందన్నారు బాక్సింగ్ పోటీలను నిర్వహించిన నిర్వాహకులను బాక్సింగ్ పోటీల విజేతలను అభినందించారు విజేతలకు ప్రశంస మెడల్స్ అందించారు భవిష్యత్తులో ఇలాంటి క్రీడా పోటీలను తన వంతు ఆర్థిక సహాయం అందించటంలో ముందుంటానని రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు

# గోవులఅక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా యాత్రంగానికి హెచ్చరిక

**- సిర్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మే 19**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రకటన విడుదల చేశారు, వారు మాట్లాడుతూ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి సిర్పూర్ మీదుగా గోవుల అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ అక్రమ రవాణాను అడ్డుకోవాలి. ఒక్క ట్రక్కులో 20 నుంచి 30 గోవులను కుక్కి తరలిస్తున్నారు. వారం రోజుల్లో బక్రీద్ జరగనుంది. ఈ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణా కొనసాగుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్, యంత్రాంగం చర్యలు తీసు కోవాలి. గోరక్షదళ్ సభ్యులు, గోవుల అక్రమ రవాణా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయానికి మెయిల్ కూడా చేయడం జరిగిందని, సిర్పూర్నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# నూతన ఎస్సై ని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**నేరేడుచర్ల: మే 19,**
:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల నూతన ఎస్సై సైదిరెడ్డిని హుజూర్ నగర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ఎస్సై ను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు మంచి సేవలు అందించేలా, శాంతి భద్రతల విషయంలో తనదైన మార్క్ చూపిస్తూ , మధ్యకద్రవ్యాలు , బెట్టింగ్ లకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక డైవ్ నిర్వహిస్తూ.. ముఖ్యంగా గ్రామాల్లో యువతకి వారధిగా,ప్రజల సంరక్షణకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో..
హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు,హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి లంకెపల్లి నాగార్జున, మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య తదితరులు ఉన్నారు.ం

# నేడు కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు మంత్రుల పర్యటన

**- జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన కై పర్యవేక్షణ....**

**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మే 19**
:తెలంగాణ రాష్ట్రం.కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుసీఎం జూన్ 2 న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించనున్న మంత్రులు పర్యటన షెడ్యూల్ ఇలా.. మధ్యాహ్నం 01:00 గంటలకు: హెలికాప్టర్‌లో ఆసిఫాబాద్‌కు బయలుదేరుతారు. మధ్యాహ్నం 02:00 గంటలకు: ఆసిఫాబాద్‌లోని ఐడీఓసీ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 02:15 నుండి సాయంత్రం 04:45 గంటల వరకు: ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కిషోర్ వికాసం కార్యక్రమం తో వివిధ చట్టాలపై అవగాహన



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 19,** మంగళవారం సాలూరు టౌన్ పరిధిలో వెంకటేశ్వర కాలనీ హై స్కూల్‌లో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం , పోక్సో చట్టం, విద్యా హక్కు చట్టం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు బాల్య వివాహాల ప్రమాదాలు, బాలల రక్షణకు ఉన్న చట్టపరమైన హక్కులు, అలాగే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, సీడీపీవో బి. మంగవేణి , ఐసీడీఎస్ జిల్లా కౌన్సిలర్ జి. తవిటినాయుడు , విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని పట్టణ సీఐ బొమ్మిడి అప్పలనాయుడు తెలిపారు.

# విజయనగరం లో ఘనంగా వామ్ అనుబంధ సంస్థల ప్రమాణస్వీకార మహోత్సవం



**విజయనగరం జిల్లా, విజయనగరం సిటీ, మే 19,** మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ(వామ్) అనుబంధ సంస్థల ప్రమాణస్వీకారం మహోత్సవం విజయనగరం గాజులరేగ లో గీతాంజలి పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా అధికార ప్రతినిధి ఉప్పల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయస్థాయి మహిళా కార్యదర్శి కె. జయశ్రీ, కోలగట్ల శ్రావణి తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆర్య వైశ్యులు దానధర్మాలలో సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటారని, సమాజసేవ పరమావధి గా ముందుకు సాగుతున్నారని ఆర్యవైశ్యుల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు.

## సంజూ వర్సెస్ క్లాసెన్.. గ్రౌండ్‌లోనే మాటల యుద్ధం.



సాధారణంగా క్రికెట్ మైదానంలో సంజూ శామ్సన్ అయినా, హెన్రిచ్ క్లాసెన్ అయినా చాలా కూల్‌గా కనిపిస్తారు. కానీ ఐపీఎల్ 2026, 63వ మ్యాచ్‌లో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల మధ్య ఊహించని రీతిలో రచ్చ జరిగింది. చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఈ పోరులో ఒక వికెట్ విషయంలో మొదలైన గొడవ.. చివరకు అసహ్యకరమైన ప్రవర్తన వరకు వెళ్లింది. క్లాసెన్ అవుట్ అయిన తర్వాత శామ్సన్ వైపు చూస్తూ ఉమ్మి వేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.

అసలేం జరిగింది?చెన్నై విధించిన 181 పరుగుల లక్ష్యంతో హైదరాబాద్ బ్యాటింగ్ చేస్తోంది. 15వ ఓవర్‌లో నూర్ అహ్మద్ వేసిన మూడో బంతిని క్లాసెన్ భారీ షాట్ ఆడబోయి మిస్ అయ్యాడు. బంతిని అందుకున్న వికెట్ కీపర్ సంజూ శామ్సన్ మెరుపు వేగంతో క్లాసెన్‌ను స్టంప్ అవుట్ చేశాడు. క్లాసెన్ కాలు కొంచెం గాలిలో ఉండటంతో థర్డ్ అంపైర్ కూడా అవుట్ ఇచ్చాడు. అయితే తాను అవుట్ కాదని క్లాసెన్ భావించాడు. ఆ సమయంలో శామ్సన్ తన వైపు సీరియస్‌గా చూడటంతో క్లాసెన్‌కు కోపం వచ్చింది. ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. అంపైర్లు, తోటి ఆటగాళ్లు సర్దిచెప్పినా క్లాసెన్ ఆగ్రహంతో ఊగిపోయాడు. శృతిమించిన క్లాసెన్ ప్రవర్తనపెవిలియన్ వైపు వెళ్తున్న క్లాసెన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి సంజూ శామ్సన్ వైపు చూస్తూ ఉమ్మి వేశాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. క్లాసెన్ లాంటి ప్రొఫెషనల్ ప్లేయర్ ఇలా ప్రవర్తించడం చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. సంజూ శామ్సన్ ఏమైనా దూషించాడా? లేక క్లాసెన్ కేవలం అవుట్ అయిన కోపంలో అలా చేశాడా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇద్దరి మధ్య జరిగిన ఈ గొడవ వల్ల గ్రౌండ్‌లో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ప్రవర్తనపై బీసీసీఐ (దీజజ×) ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అని అందరూ ఎదురుచూస్తున్నారు.మ్యాన్ ఆఫ్ ది మొమెంట్.. కానీ వివాదంలో!నిజానికి ఈ మ్యాచ్‌లో క్లాసెన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. స్పిన్నర్లకు అనుకూలిస్తున్న చెన్నై పిచ్‌పై 26 బంతుల్లో 47 పరుగులు చేసి మ్యాచ్‌ను హైదరాబాద్ వైపు తిప్పాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి 75 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 180కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన క్లాసెన్.. ప్రస్తుతం ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 555 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. కానీ ఈ

## : వైభవ్ సూర్యవంశీకు ఆ బలహీనత.. క్లారిటీ ఇచ్చేసిన కోచ్..!

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి క్రీజులో ప్రమాదకరంగా మారిన తరుణంలో, ఢిల్లీ క్యాపిటల్స్ అన్‌క్యాప్డ్ ఆల్‌రౌండర్ మాధవ్ తివారీ వేసిన ఒక అద్భుతమైన స్లో డెలివరీకి సూర్యవంశీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ వికెట్ పడిన తీరుపై క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో రకరకాలుగా స్పందిస్తున్నారు. పేస్ తగ్గించి బంతులు వేస్తే ఈ 15 ఏళ్ల యువ బ్యాటర్ తడబడుతున్నాడనే ప్రచారం మొదలైంది.కోచ్ విక్రమ్ రాథోడ్ ఘాటు సమాధానం..మ్యాచ్ ముగిసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ఈ విమర్శలను పూర్తిగా కొట్టిపారేశారు. "ఈ ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కారు. ప్రతి ఆటగాడికి ఏదో ఒక చోట చిన్న బలహీనత ఉంటుంది. అంత మాత్రానికే స్లో బంతులు ఆడటం వైభవ్ బలహీనత అని నేను అనుకోను. ప్రత్యర్థి బౌలర్లు ఆ వ్యూహాన్ని ప్రయత్నించాలనుకుంటే నిరభ్యంతరంగా ప్రయత్నించుకోవచ్చు" అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. ఢిల్లీ వికెట్ స్వభావాన్ని బట్టి చూస్తే, బంతి కాస్త గ్రిప్ అవుతున్నప్పుడు ఏ అగ్రశ్రేణి బ్యాటర్ అయినా సరే వేగం తగ్గించి వేసే బంతులకు ఇబ్బంది పడటం సహజమని ఆయన సమర్థించారు.

వైభవ్ ప్రత్యేకమైన ఆటగాడు.. ఎవరినీ కాపీ కొట్టనవసరం లేదు..!సూర్యవంశీ ప్రతిభపై కోచ్ రాథోడ్‌కు పూర్తి నమ్మకం ఉంది. "అతను చాలా ప్రత్యేకమైన ఆటగాడు. అతని సామర్థ్యం ఎలాంటిదో ఇప్పటికే అందరికీ అర్థమైంది. జట్టుకు కావాల్సిన మంచి ఆరంభాన్ని అతను ఇస్తున్నాడు. త్వరలోనే అతను ఈ మెరుపు ఇన్నింగ్స్‌ను ఒక భారీ శతకంగా లేదా భారీ స్కోరుగా మారుస్తాడని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఇదే సమయంలో, ధ్రువ్ జురెల్ లాగా వైభవ్ కూడా క్రీజులో ఎక్కువ సమయం గడపడంపై దృష్టి పెట్టాలా? అని అడిగిన ప్రశ్నకు ఆ యన ఆసక్తికరమైన సమా ధానం ఇచ్చారు. "ఒక్కో ఆటగాడికి ఒక్కో శైలి ఉంటుంది. ధ్రువ్ లాగా వైభవ్ ఆడాల్సిన పనిలేదు, వైభవ్ లాగా ధ్రువ్ ఆడనక్కర్లేదు. తమ సొంత బలాలను నమ్ముకుని ఆడితే విజయం సాధిస్తారు" అని స్పష్టం చేశారు.



## ఐపీఎల్ కంటే డబుల్ మజాకు ప్లాన్ చేసిన బీసీసీఐ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ జోష్ నడుస్తోంది. మే ఆఖరి నాటికి ఈ ధనాధన్ లీగ్ ముగియనుంది. అయితే, క్రికెట్ అభిమానులకు విరామం లేకుండా చేసేందుకు బోర్డు పక్కా ప్లాన్ వేసింది. ఐపీఎల్ ముగిసిన వెంటనే జూన్ మొదటి వారంలోనే టీమిండియా అంతర్జాతీయ క్రికెట్ బరిలోకి దిగనుంది. ఇందులో భాగంగా అఫ్ఘానిస్తాన్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో రెండు జట్ల మధ్య ఒక ఏకైక టెస్టు మ్యాచ్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ జరగనుంది.జూన్ 6 నుంచి 10 వరకు మొహాలీ సమీపంలోని ముల్లాన్‌పూర్ వేదికగా ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత జూన్ 14 నుంచి 20 వరకు ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా మూడు వన్డే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో అలసిపోయిన కొందరు సీనియర్ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో విశ్రాంతినిచ్చే అవకాశముంది.ఆగస్టులో లంకతో అసలు సమరం.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోరు..!అఫ్ఘానిస్తాన్ సిరీస్ తర్వాత భారత జట్టు జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లనుంది. ఆ సుదీర్ఘ పర్యటనలు ముగిసిన వెంటనే, ఆగస్టు నెలలో శ్రీలంకతో టెస్టు సిరీస్ షెడ్యూల్ ఖరారైంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) పట్టికలో టాప్ స్థానమే లక్ష్యంగా భారత్ ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది.బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ బోర్డు అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 15 నుంచి 29 మధ్య ఈ రెండు టెస్టుల సిరీస్ జరగవచ్చని తెలుస్తోంది. ఈ రెండు మ్యాచ్‌లు లంక గడ్డపైనే జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, వేదికల వివరాలను మరికొద్ది రోజుల్లోనే అధికారికంగా ప్రకటించనున్నారు .యువ ఆటగాళ్లకు బంపర్ ఆఫర్.. సెలక్టర్ల కసరత్తు..!సుదీర్ఘమైన ఐపీఎల్ సీజన్ తర్వాత జరగబోయే సిరీస్ కావడంతో, టీమిండియా సెలక్షన్ కమిటీ సరికొత్త వ్యూహాలతో ముందుకెళ్తోంది. జూన్ 19న జరిగే సెలక్షన్ కమిటీ సమావేశంలో అఫ్ఘాన్ సిరీస్‌కు సంబంధి .ంచిన వన్డే, టెస్ట్ జట్లను ప్రకటించనున్నారు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వంటి సీనియర్ బౌలర్లకు విశ్రాంతినిచ్చి, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ వంటి నయా సంచలనాలకు ఈ సిరీస్ ద్వారా భారత జట్టులో చోటు కల్పించాలని సెలక్టర్లు భావిస్తున్నారు.సరికొత్త కుర్రాళ్లతో అఫ్ఘాన్‌ను ఢీకొట్టడం, ఆపై ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని ఆగస్టులో లంకతో డబ్ల్యూటీసీ పోరుకు సిద్ధమవ్వడం చూస్తుంటే టీమిండియాకు రాబోయే రోజులు కత్తిమీద సామే అని చెప్పాలి. ఏదేమైనా ఐపీఎల్ వినోదం ముగిసినా, అంతకు మించిన అసలైన అంతర్జాతీయ క్రికెట్ మజాను ఆస్వాదించడానికి భారత క్రికెట్



## బంగారం కొనాలనుకుంటున్నారా..?



బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. .ఆ తర్వాత క్రమంగా దిగివస్తున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంతో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. అయితే.. ఇటీవల ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. దేశీయంగా బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి..24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930గా ఉంది.

22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,38,350 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,65,000 లు గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉందిఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,51,230, 22 క్యారెట్ల ధర రూ.1,38,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 ఉంది.



ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,52,730, 22 క్యారెట్ల ధర రూ.1,40,000 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## త్వరలోనే చౌకగా ముడిచమురు? ఆ రెండు దేశాల మధ్య చర్చలు!

అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం, ఇరాన్‌పై విధించిన చమురు ఆంక్షలను తాత్కాలికంగా సడలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం వెలువడింది. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు సరఫరా పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇరాన్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, అమెరికా--ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలకు సంబంధించిన కొత్త ముసాయిదాలో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంతకుముందు ప్రతిపాదనలతో పోలిస్తే, ఈసారి చర్చల సమయంలో కొంతవరకు ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని పేర్కొంది.అయితే ఇరాన్ మాత్రం మరింత ముందుకు వెళ్లి, ఏదైనా దీర్ఘకాలిక ఒప్పందం కుదిరే ముందు అన్ని ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో కూడా అమెరికా ఒప్పందాన్ని కొనసాగిస్తుందనే హామీ కావాలని టెహ్రాన్ పట్టుబడుతోంది. ప్రస్తుతం అమెరికా మాత్రం తాత్కాలిక మినహాయింపుల వ్యవస్థను మాత్రమే ప్రతిపాదిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదే సమయంలో రాయిటర్స్ కథనం ప్రకారం మధ్యప్రాచ్య ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఇరాన్ ఒక సవరించిన ప్రతిపాదనను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు పంపింది. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు పూర్తిస్థాయి ఒప్పందానికి దారితీయక పోయినా, ఇరుపక్షాలు సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి.ఇదిలా ఉండగా ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ద్వారా ఇరాన్‌కు గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌కు సమయం చాలా తక్కువగా ఉంది. త్వరగా స్పందించాలి. లేదంటే వారికి ఏమీ మిగలదు అని ఆయన వ్యాఖ్యానించారు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాలపై డ్రోన్ దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇరాన్ చమురు మళ్లీ అంతర్జాతీయ మార్కెట్‌లోకి వస్తే, ప్రపంచ సరఫరా గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా సాఫీగా జరిగే అవకాశాలు మెరుగుపడతాయి. దీని ప్రభావంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ ముడి చమురు ధర బ్యారెల్‌కు




## వాహనదారులకు బిగ్ షాక్.. మరోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

మరోసారి వాహనదారులకు షాకిచ్చాయి చమురు కంపెనీలు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. గత ఐదు రోజుల్లో ధరలు పెరగడం ఇది రెండోసారి. పెట్రోల్ ధర 86 పైసలు, డీజిల్ ధర 83 పైసలు పెరిగాయి. ఇటీవల లీటర్ పెట్రోల్, డీజిల్‌పై 3 రూపాయల చొప్పున పెంచిన కేంద్రం.. తాజాగా మంగళవారం మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే కేవలం నాలుగు రోజుల్లోనే మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వాహనదారులను ఆందోళన కలిగిస్తోంది.పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా కీలకమైన సముద్ర వాణిజ్య మార్గమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి గురై, ప్రపంచం ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో మరింత ఇబ్బందిగా మారిపోయింది.ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో బ్రెంట్ చమురు ధరలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక కాల్పుల విరమణ కోసం అమెరికా, ఇరాన్‌లు మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తున్నందున, బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా కొనసాగు తోంది.బియ్యంకు పురుగు పడుతుందా? పురుగులు పోవడానికి వంటింటి ఈజీ టిప్స్!యుద్ధ పరిధి విస్తరించడ ంతో ప్రధాన ఇంధన సరఫరాద ారులుగా ఉన్న పశ్చిమ ఆసియా దేశాలు కూడా దాని పరిధిలోకి వచ్చాయి. అయితే, ఇంధన కొరత లేదని, తమ వద్ద తగినంత ఇంధన లవాదిస్తూనే ఉంది.మే 12న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్త అంతరా యాలు, పెరుగుతున్న ముడి చమురు ధరలు ఉన్నప్పటికీ, భారతదేశం స్థిరమైన ఇంధన ధరలను మరియు నిరంతర ఇంధన సరఫరాలను నిర్ధారించిందని, అదే సమయంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఎల్‌పిజి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని అన్నారు.





## ఇండస్ట్రీలో ఆయనే నాకు గాడ్ ఫాదర్

హీరోయిన్ ఛార్మి కౌర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. లక్ష్మీ సినిమాతో తెలుగు తెరపై గుర్తింపు సంపాదించుకున్న ఆమె ఆ తర్వాత స్టార్ హీరోలతో ఎన్నో సూపర్ హిట్స్ చేసింది. ఆ తర్వాత సినిమాలు వదిలేసి నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం డైరెక్టర్ పూరితో కలిసి నిర్మాతగా పలు చిత్రాలు నిర్మిస్తుంది. ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఛార్మి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. అందులో తన సినీ ప్రయాణం, వ్యక్తిగత అనుభవాల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. దర్శకుడు కృష్ణవంశీతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ, ఆయనను తన గాడ్ ఫాదర్ అని అన్నారు. "ఒక గురువు కేవలం నేర్పిస్తాడు, అది నేర్చుకోవడం, నేర్చుకోకపోవడం మన చేతుల్లో ఉంటుంది. కానీ ఒక గురువు అన్ని విధాలుగా మార్గనిర్దేశం చేస్తే, ఆ వ్యక్తే గాడ్ ఫాదర్ అవుతారు," అని ఛార్మి అన్నారు.వంశీ కేవలం సినిమా అవకాశాలు ఇవ్వడమే కాకుండా, తన నిజమైన స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారని తెలిపారు. ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలి, ఎలా మాట్లాడాలి, ఎలా దుస్తులు ధరించాలి వంటి విషయాల్లోనూ వంశీ తనకు సలహాలు ఇచ్చేవారని, ఆయన ఒక గార్డియన్ ఏంజిల్ లాంటి వారని చెప్పుకొచ్చారు. చిన్న వయస్సులోనే సినీ పరిశ్రమలోకి వచ్చిన ఛార్మి, కీర్తితో పాటు పుకార్లను కూడా ఎదుర్కొన్నారు. తనకు ఏమి తెలియకుండా అమాయకంగా ఉన్న సమయంలో తనపై వచ్చిన రూమర్స్ గురించి మాట్లాడుతూ. "ప్రజలు నా గురించి మాట్లాడటానికి ఇష్టపడతారు. అది సానుకూలంగా కాకపోయినా, కనీసం ప్రతికూలంగా అయినా నన్ను వారి చర్చల్లో ఉంచాలని కో చిన్న వయస్సులోనే సినీ పరిశ్రమలోకి వచ్చిన ఛార్మి, కీర్తితో పాటు పుకార్లను కూడా ఎదుర్కొన్నారు. తనకు ఏమి తెలియకుండా అమాయకంగా ఉన్న సమయంలో తనపై వచ్చిన రూమర్స్రుకుంటారు. నేను దాన్ని నేను ప్రసిద్ధి చెందాను, అందుకే ప్రజలు నా గురించి మాట్లాడుతున్నారు అని తీసుకుంటాను" అని చెప్పారు.విజయాలు, అపజయాలను ఎదుర్కొనే విధానం గురించి మాట్లాడుతూ, తన తండ్రి ఇచ్చిన సలహాను గుర్తు చేసుకున్నారు: "విజయాలు, అపజయాలు నిన్ను ప్రభావితం చేయకూడదు. నువ్వు నువ్వుగానే ఉండాలి." ఈ సూత్రాన్ని తాను నమ్ముతానని, అయితే ఒక యువతిగా ఫ్లాప్స్ వచ్చినప్పుడు బాధపడటం, హిట్స్ వచ్చినప్పుడు కొత్త ఉత్సాహం రావడం సహజమేనని అంగీకరించారు. సినిమా రంగం ఒక పరీక్ష లాంటిదని, కానీ ఇక్కడ ఎంత కృషి చేసినా ఫలితం ఎలా ఉంటుందో ఊహించలేమని ఛార్మి అన్నారు.

## 10 కిలోల వెయిట్ లాస్

సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు అసలు ఏమీ తెలియని ఒక చిన్న పిల్లలా ఉండేదానినని, జిమ్‌కు వెళ్లి వర్కవుట్స్ చేయడం తన వల్ల అయ్యే పని కాదని అనుకునేదానినని స్టార్? హీరోయిన్ కీర్తి సురుష్? ఇన్?స్టా వేదికగా రాసుకొచ్చారు. "చాలా మందిలాగే నేను కూడా జిమ్ నాకు సెట్ కాదని భావించాను" అని పేర్కొంటూ, ఆ సమయంలో తన శరీరానికి కనీస అవసరమైన వ్యాయామాలను సైతం నిర్లక్ష్యం చేశానని తెలిపారు. అయితే, 'మహానటి' చిత్రం తర్వాత ఆమె ఆలోచనల్లో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది.9 నెలల్లో 10 కిలోల బరువు తగ్గుదల.. 2018లో వచ్చిన 'మహానటి' చిత్రంలో తన నటనకు జాతీయ అవార్డు అందుకున్న తర్వాత, వచ్చిన ఒక చిన్న విరామంలో కీర్తి ఫిట్‌నెస్‌ను ఎంతో సీరియస్‌గా తీసుకున్నారు. ఇందులో భాగంగానే హెచ్ఐఐటి (ఎ××ు) వర్కవుట్లు, కార్డియో వ్యాయామాలతో పాటు హై-ప్రోటీన్, లో-కార్బ్ డైట్‌ను కఠినంగా పాటించారు. ఈ పట్టుదల కారణంగా కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే ఆమె ఏకంగా 10 కిలోల బరువు తగ్గారు. ఈ అద్భుతమైన శారీరక మార్పును చూసి ఆమె ఎంతో గర్వపడినప్పటికీ, అదే సమయంలో సోషల్ మీడియాలో వచ్చిన కొన్ని నెగెటివ్ కామెంట్లు ఆమెను తీవ్రంగా బాధించాయి.ఆమెను చూసిన చాలామంది చాలా "బలహీనంగా" మారిపోయిందని ఎగతాళి చేశారు, అంతేకాకుండా ఆమె బరువు తగ్గడానికి ఏవో ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుందని పుకార్లు సృష్టించారు. ఈ రూమర్లపై స్పందిస్తూ.. "నేను నా ముఖానికి కూడా ఎటువంటి సర్జరీలు చేయించుకోలేదు, నా అందం ఎప్పుడూ సహజ సిద్ధమైనదే" అని ఆమె స్పష్టం చేశారు. తాను పడిన కష్టాన్ని గుర్తించకుండా, ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేయడం తనను కొంతవరకు బాధించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.2020లో కీర్తి యోగా వైపు అడుగులు వేశారు. యోగా సాధన చేయడం వల్ల ఫిట్‌నెస్‌తో తనకున్న బంధం పూర్తిగా మారిపోయిందని ఆమె చెప్పారు. యోగా తనకు జీవితంలో గొప్ప సమతుల్యతను, ఆత్మవిశ్వాసాన్ని మరియు తన శరీరాన్ని తానే ప్రేమించుకునే ఒక ఆరోగ్యకరమైన మార్గాన్ని నేర్పిందని కొనియాడారు. కాలక్రమేణా జిమ్‌లో లోపం లేదని, గతంలో తాను అనుసరించిన పద్ధతిలోనే లోపం ఉందని ఆమె గ్రహించారు. ప్రస్తుతం ఆమె దినచర్యలో స్ట్రెంత్ ట్రైనింగ్ అనేది ఒక ముఖ్య భాగమైపోయింది. బరువులు ఎత్తడంతో పాటు యోగా, యానిమల్ ఫ్లో, కార్డియో మరియు కాలిస్థెనిక్స్ వంటి విభిన్న వ్యాయామాలను ప్రతిరోజూ మిక్స్ చేసి సాధన చేస్తున్నారు.మహిళల రూపంపై సమాజం నిరంతరం పెట్టే ఒత్తిడి గురించి కూడా కీర్తి ఘాటుగా స్పందించారు. కొంచెం లావుగా ఉంటే బరువు తగ్గమంటారని, తీరా సన్నబడ్డాక మళ్లీ లావు అవ్వమంటూ ప్రజలు ఎప్పుడూ ఏదో ఒక అభిప్రాయం వ్యక్తం చేస్తూనే ఉంటారని తప్పుపట్టారు.





## కేన్స్ రెడ్ కార్పెట్‌పై భారతీయ చేనేత వైభవం

### బనారసీ చీరలో మెరిసిన బ్యూటీ!

తన అద్భుతమైన ఫ్యాషనబుల్ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ హుమా ఖురేషీ ఒక భావోద్వేగభరితమైన సందేశాన్ని రాసుకొచ్చారు. "వారణాసి ఘాట్ల నుంచి ఫ్రెంచ్ రివియరా వరకు.. కాల పరీక్షకు నిలిచి గెలిచిన ఒక అద్భుతమైన చేనేత చీరను ధరించడంలో ఏదో తెలియని ప్రత్యేకత ఉంది. రెండు విభిన్న ప్రపంచాలను ఇది తనలో ఇముడ్చుకున్న తీరు నాకు ఎంతో నచ్చింది. సాంప్రదాయ బనారసీ నేతలోని ఆత్మీయత, సమకాలీనంగా మరియు ఉల్లాసంగా అనిపించే అరుదైన డిజైన్లు ఇందులో అద్భుతంగా మిళితమయ్యాయి. సినిమా ప్రపంచంతో నిండిన ఈ కేన్స్ వేదికపై తనదైన కథను చెప్పే ఈ వస్త్రాన్ని ధరించడం చాలా గొప్పగా అనిపిస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.మోడ్రన్ టచ్ బ్లౌజ్..


హుమా ఖురేషీ తన స్టైలింగ్‌లో కేవలం సాంప్రదాయ పద్ధతికే పరిమితం కాకుండా, ఆధునికతను కూడా జోడించారు. బనారసీ చీరకు కాస్త ట్రెండీ హంగులున్న బ్లౌజ్‌ను జతచేయడం ద్వారా సరికొత్త లుక్ సృష్టించారు. డీప్ నెక్ లైన్, పక్కా కొలతలతో కూడిన పర్ఫెక్ట్ ఫిట్టింగ్, మరియు రిచ్ బ్రోకేడ్ వర్క్‌తో మెరిసిపోతున్న ఆ గోల్డ్ కలర్ బ్లౌజ్ చీర యొక్క సాంప్రదాయ రూపానికి మరింత రాయల్ లుక్‌ను తీసుకొచ్చింది. ఇది ఇండియన్ ఫ్యాషన్ మూలాలను ప్రతిబింబిస్తూనే, అంతర్జాతీయ రెడ్ కార్పెట్‌కు కావాల్సిన గ్లామరస్ మరియు పరిపూర్ణమైన రూపాన్ని అందించింది.రాజరికం ఉట్టిపడేలా ..తన అందమైన రూపానికి మరింత వన్నె తెచ్చేలా ఆమె 'ఆమ్రపాలి జ్యువెలర్స్' నుంచి సేకరించిన ప్రత్యేకమైన ఆభరణాలను ఎంచుకున్నారు. చీర వైభవానికి తగ్గట్లుగా సాంప్రదాయబద్ధమైన పోల్కీ నెక్లెస్, దానికి నప్పే అందమైన కమ్మలు మరియు చేతికి ఒక బోల్డ్ రింగ్ ధరించి రాజకుమారిలా

## నా పక్కన చేస్తే సినిమా ఛాన్సులు రావు అన్నా.



సినీ నటుడు బాబు మోహన్, ఒక ఇంటర్వ్యూలో దివంగత నటి సౌందర్యతో తన అనుబంధం గురించి, చినుకు చినుకు అందాలతో అనే పాట సాధించిన విజయం గురించి వివరించారు. వాస్తవానికి ఈ పాట సినిమా హీరో హీరోయిన్‌పై ఉండాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల తనపై, సౌందర్యపై చిత్రీకరించారని తెలిపారు. ఈ పాట విడుదలైన తర్వాత అద్భుతమైన ఆదరణ పొందిందని, సినిమా ఏకంగా 365 రోజులు, అంటే ఒక సంవత్సరం పాటు, థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిందని బాబు మోహన్ గుర్తుచేసుకున్నారు. 365వ రోజు ఒక థియేటర్‌కు వెళ్లి చూసినప్పుడు, వాల్ పోస్టర్‌పై 365 డేస్ అని, థియేటర్ బోర్డుపై హౌస్‌ఫుల్ అని ఉండటం చూసి బాబు మోహన్ ఆశ్చర్యపోయారు. ఒక సంవత్సరం పాటు ఒక సినిమా హౌస్‌ఫుల్ కావడం ఏంటని ఆయన మేనేజర్‌ను ప్రశ్నించారు. అప్పుడు మేనేజర్ చెప్పిన వివరణ
ఉదయం షోలకు సాధారణ ప్రేక్షకులు వచ్చేవారని, అయితే ప్రతి షోలో చినుకు చినుకు పాట ప్రదర్శించే సమయానికి థియేటర్ మొత్తం ప్రేక్షకులతో

## యసులోనూ తగ్గని 'మెగా' వేగం



ఏళ్ల వతెలుగు చలనచిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ, కష్టపడే తత్వానికి నిలువెత్తు రూపం మెగాస్టార్? చిరంజీవి. ఏళ్లు గడుస్తున్నా, వయసు పైబడుతున్నా ఆయనలోని ఉత్సాహం మరియు సినిమా పట్ల ఉన్న ప్యాషన్ రవ్వంతైనా తగ్గలేదు. ప్రస్తుతం తన తదుపరి భారీ ప్రాజెక్ట్ కోసం ఆయన జిమ్‌లో చేస్తున్న కఠినమైన వ్యాయామాలకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వయసులో కూడా కుర్ర హీరోలకు గట్టి పోటీ ఇస్తూ ఆయన పడుతున్న శ్రమ చూసి అభిమానులతో పాటు యావత్ సినీ ప్రపంచం ముక్కున వేలేసుకుంటోంది. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మెగా 158' కోసం ఆయన ఎంతగా సిద్ధమవుతున్నారో ఇటీవల సోషల్? మీడియాలో వైరల్ అయిన క్లిప్ చూస్తే తెలుస్తోంది.సర్జరీ తర్వాత కూడా తగ్గని పట్టుదల.. ఈ సరికొత్త వర్కవుట్ వీడియో వెనుక ఉన్న అసలైన స్ఫూర్తి ఏమిటంటే, కొన్ని నెలల క్రితమే చిరంజీవి ఒక చిన్న సర్జరీ చేయించుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆయన చేతికి శస్త్రచికిత్స జరగడంతో ఆర్మ్ స్లింగ్ ధరించి కనిపించారు. దాంతో ఆందోళన చెందిన అభిమానుల కోసం అప్పట్లో ఆయన స్పందిస్తూ.. "నా చేతికి బెల్ట్ చూసి చాలామంది ఆరోగ్యం గురించి అడిగారు, అది కేవలం చిన్న షోల్డర్ కీహోల్ సర్జరీ మాత్రమే.. నేను త్వరగానే కోలుకుని నా దైనందిన జీవితంలోకి వచ్చేస్తున్నాను" అని ధీమా ఇచ్చారు. అలా సర్జరీ జరిగిన కొన్ని నెలలకే మళ్లీ జిమ్‌లోకి అడుగుపెట్టి ఇంత కఠినమైన బరువులు ఎత్తడం చిరు పట్టుదలకు నిదర్శనం.మెగాస్టార్? క్రమశిక్షణను చూసి అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. "ఈ వయసులో ఈ స్థాయి అంకితభావం నెక్స్ట్ లెవెల్" అని ఒకరు రాయగా.. "హార్డ్ వర్క్, డిసిప్లిన్‌కు కేరాఫ్ అడ్రస్.. మీరు ఎప్పటికీ మాకు స్ఫూర్తి" అని మరొకరు కొనియాడారు. "బాస్ జిమ్‌లో దుమ్ములేపుతున్నారు" అంటూ మెగా ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.'మెగా 158'తో మరో బ్లాక్ బస్టర్ ప్రయాణం
గతంలో దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట సాగించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ వీరిద్దరి కలయికలో 'మెగా 158' వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రంలో తన లుక్, బాడీ లాంగ్వేజ్ పర్ఫెక్ట్‌గా ఉండటం కోసమే చిరంజీవి ఇంతలా కష్టపడుతున్నారు. కేవలం వెండితెరపై మాత్రమే కాదు, నిజ జీవితంలో కూడా చిరు ఒక సూపర్ హీరో అని ఈ వీడియో నిరూపిస్తోంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com